
# హాస్యానందం

24/7 Smile Stone

సంపూర్ణ హాస్య మాసపత్రిక

సెప్టెంబర్-౨౦౨౬ ₹25




హాస్యానికి అధిదేవుడు
అగజాత్మజుడు
హాస్యానందానికతడు
అత్యంత ప్రియుడు...
అందరికీ ప్రసాదించు
నవ్వుల వరాలు...
అందించును మనకెన్నో
నిత్యానందాలు!

ందరో మహానుభావుల ఆశీస్సులు అందుకుంటున్న ఉత్సాహంతో...
దసరా నెల నుంచి సరదా శీర్షికలతో...
హాస్యానందం అందచందాలు పెరుగుతున్నాయి!
24 ఏళ్ల సంబరాలకి సరికొత్త సంగతులు...
అక్టోబర్ నెల నుంచి ఆస్వాదించండి!!

## నా చుట్టూ నేను

రచన:
'కళారత్న' బ్నిం



## నాటి నవ్వులు

రచన:
పొన్నాడ సత్యప్రకాశరావు




## భీమడోలు డేస్

రచన: సూర్య



## సన్మానం

రచన:
గంగాధర్ వడ్లమన్నాటి




# హాస్యానందం


**సెప్టెంబర్-2026**

విడి ప్రతి రూ.25/-

24 వ సంవత్సరం ✦ 7 వ సంచిక

సం॥ చందా-రూ.300/- / 2 సం॥ చందా-రూ.600/-

జీవిత చందా-రూ.5000/-


ముఖచిత్రం: నిత్యానందాలు ప్రసాదించే ఆనంద స్వరూపుడు!


Editorial Office- Hasyanandam
#8-215/4, Near Ramalayam,
YERRABALEM-522 503,
Mangalagiri, Guntur Dist.
Ph:9849630637.
email: hasyanandam.mag@gmail.com
web: www.hasyanandam.com



*Prize Sponcers*

K.V.V.Satyanarayana,
Akshagna Publications,
Nimmi Madhubala,
K.Sundaresayya& Satyavathi,
*Cartoonist* Md.Raj Mohammed,
*Cartoonist* Ramsheshu

**Hyderabad & Secunderabad Distributers**
**M.Pandu Ranga**
**Risingsun News Agency**
Abids, Hyderabad-1
Ph:9666680857,6301072906


ఇంటిల్లి పాదినీ నవ్వించేపని పెట్టుకున్న
ఏకైక హాస్య మాస పత్రిక


**గమనిక:** ఈ పత్రికలో ప్రచురింపబడే వ్యంగ్య, హాస్య రచనలు, కార్టూన్లు కేవలం హాస్యం కోసం ప్రచురించినవి మాత్రమే. ఏ వ్యక్తిని గాని, సంస్థని గాని కించపరచాలన్నది మా అభిమతం కాదు. ఇందులో ప్రచురించిన రచనలన్నీ ఆయా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే.



*Publisher & Editor*
*Ramu.P*

*Well wishers*
Dr. K.V.Ramanachary,(IAS.Retd.)
Dr. K.I.Varaprasada Reddy,
Sri Tanikella Bharani
Sri K.V.V.Satyanarayana
Sri Akshagna Vidya Venkat
Dr. V.V.Rama Kumar


*Full pillar:* Bnim

*Cartoon Feature Editor:*
Bachi

*Creative Team*
*Dr. K.Ramakrishna,*
*ERM Raju, Sarasi,*
*GopalKrishna, Bomman,*
*Nagisetty, Krishna, Gandhi,*
*Dayakar, Venkat, Sangram,*
*Vadlamannati Gangadhar*

*D.T.P:* P.Rama Lakshmi,
9440304993

*Digital Media Director*
Surya

## నవ్వుల చిరునామాలు...


### సీరియల్స్.....

| | | |
|---|---|---|
| కొంగుచాటు కృష్ణుడు | -యండమూరి వీరేంద్రనాథ్, యర్రంశెట్టి శాయి | -10 |
| సినిమా తీద్దామా? | -గొలుసు సీరియల్ | -44 |

### కథలు.....

| | | |
|---|---|---|
| ఫ్రీ... ఫ్రీ... | -చయనం అరుణ శర్మ | -14 |
| బండ మీద చీమల బారు | -రామకూరు లక్ష్మీమణి | -16 |
| వన్ ప్లస్ వన్ | -కూచిమంచి నాగేంద్ర | -32 |
| అందరూ... అందరే! | -దినవహి సత్యవతి | -20 |
| చంద్రముఖి | -కంచనపల్లి ద్వారకనాథ్ | -35 |
| మొగుడూ -మొబైలూ | -లక్ష్మీ మదన్ | -38 |

### శీర్షికలు.....

| | | |
|---|---|---|
| ఈనెల ప్రోత్సాహక బహుమతులు | | -8 |
| నవ్వులాట | -గాంధీ మనోహర్ | -23 |
| స్మైల్ స్టార్స్ | -గౌతమ్ | -26 |
| ఇండియన్ ఇంక్ | -శ్రీ నారాయణన్ తెవన్నూర్ | -42 |
| వెనక్కి వెళ్ళే కథలు | -గంగాధర్ వడ్లమన్నాటి | -30 |
| పదానందం | -పోపూరి విశ్వనాథ్ | -50 |

### కార్టూన్ శీర్షికలు.....

| | | |
|---|---|---|
| నవ్వుకొమ్మచ్చి | -సరసి | -12 |
| నా ఇష్టం | -రాజు | -13 |
| బడాయి బాబులు | -బొమ్మన్ | -19 |
| పంచ్ ఫ్రేమ్ | -కృష్ణ | -22 |
| హే భగవాన్ | -భగవాన్ | -24 |
| నవ్వే ఆనందం | -గోపాలకృష్ణ | -31 |
| ప్రొఫెషనల్ ఫన్ | -నాగిశెట్టి | -34 |
| మిక్చర్ పొట్లం | -రామ్‌శేషు | -36 |
| నవ్వే మందు | -ప్రసిద్ధ | -40 |
| చిలుక జో(హా)స్యం | -శాయికృష్ణ | -41 |
| బుడ్డోడు | -సుజయ్‌కృష్ణ | -47 |
| నెల నెల నవ్వుల వెన్నెల | | -48 |


### ఈ నెల ప్రత్యేకాలు.....

| | |
|---|---|
| వివిధ సంస్కృతులలో హాస్యం... ప్రాముఖ్యత -ఎ.దయాకర్ | -28 |
| బాచి అవార్డు-2026 పురస్కారం మరియు శ్రీసోమయాజుల శివరామయ్య, హైమవతి స్మారక కార్టూన్ల పోటీ విజేతలకు బహుమతి ప్రదానోత్సవం! | -15 |


### ఈ సంచికలో కార్టూనిస్ట్‌లు

- ✦ సరసి
- ✦ రాజు
- ✦ బాచి
- ✦ బొమ్మన్
- ✦ గోపాలకృష్ణ
- ✦ కృష్ణ
- ✦ ప్రసిద్ధ
- ✦ శాయికృష్ణ
- ✦ నాగిశెట్టి
- ✦ రామ్‌శేషు
- ✦ భగవాన్
- ✦ గాంధీ
- ✦ సుజయ్‌కృష్ణ
- ✦ గిరి
- ✦ నూతి
- ✦ రాము
- ✦ చక్రవర్తి
- ✦ జకీర్
- ✦ బీవీఎస్
- ✦ భాను
- ✦ వందన శ్రీనివాస్
- ✦ దొరశ్రీ
- ✦ శిరి
- ✦ ఓంకార్
- ✦ హరి
- ✦ తోపల్లి ఆనంద్
- ✦ టి.ఆర్.బాబు
- ✦ సమైరా
- ✦ గౌతమ్
- ✦ శర్మ
- ✦ శేఖర్
- ✦ శేషి
- ✦ క్రిప్
- ✦ నాథ్
- ✦ మోహన్ కుమార్
- ✦ పెండేల
- ✦ మైనేపల్లి
- ✦ సునీల్
- ✦ శ్రీనివాస్
- ✦ శ్రీ
- ✦ పి.పి.నాయుడు
- ✦ వర్చస్వీ
- ✦ షేక్ సుభాని
- ✦ అప్పాజికృష్ణ
- ✦ రియాజ్

### “ప్రేమ ఎంత మధురం... ప్రియురాలు అంత కఠినం...!”






# హాయ్...సానందంగా...

**హాస్యానందం అభిమానులకు... ఆప్తులకు... హాస్యప్రియులకు...**
**సన్నిహితులకు వినాయక చవితి శుభాకాంక్షలు!**

**మ**న నిత్య జీవితంలో మనం చేసే కొన్ని పనులు, జరిగే చిన్న చిన్న సంఘటనలు తలచుకుంటే నవ్వు రావటం ఖాయం. మన ప్రవర్తనలోని ఈ సరదా అలవాట్లు మనందరికీ అనుభవమయ్యేవే! అవేమిటో ఒక లుక్ వేద్దామా!?

మన ఇళ్ళల్లో రిమోట్ పనిచేయకపోతే దాన్ని టపా టపా కొట్టడం! బ్యాటరీ అయిపోగానే దాని పనితనం మందగిస్తుంది పాపం! దాన్ని చేతిలో పట్టుకొని రెండుసార్లు గట్టిగా తడతాం. చిత్రంగా అది పనిచేస్తుంది కూడా! ఇక ఫోన్ మాట్లాడటం మొదలుపెట్టగానే హావభావాలతో చుట్టూ తిరుగుతూ మాట్లాడతాం. అలా మనం చేస్తుంటే మనకు తెలియదు గానీ... ఎదుటి వాళ్ళను అలా చూస్తే వచ్చే నవ్వు భలేగా ఉంటుంది.


ఇక ఏడ్వ లేక నవ్వటం తరచుగా జరుగుతుంటుంది. వాటిలో కొన్ని...

కొత్త చెప్పులు వేసుకుని బయటకు వెళ్ళగానే భారీ వర్షం కురిసి... రోడ్డంతా బురద అయినప్పుడు ఏడిస్తే బావుండదని నవ్వుతాం గానండీ... ఆ చెప్పులకు బురద అంటకుండా నడిచే 'విచిత్రమైన ఆ నడక' హాస్యానికి పరాకాష్ఠ! ఇక బస్సులో విండో సీట్‌లో కూర్చొని ప్రకృతిని ఆస్వాదిస్తుంటే...పక్క సీటతను కునుకు పాట్లు పడుతూ మన భుజం పై తలవాలుస్తుంటే.... మీరే ఊహించుకొండి!

ఫ్రిజ్ తెరిచి ఎందుకు తెరిచామో మరిచి పోవటం...తెల్ల చొక్కా వేసుకున్న రోజే చట్నీ పడటం... హెల్మెట్ పెట్టుకుని డ్రైవింగ్ చేస్తుంటే... తలమీద దురద మొదలవుతుంది. హెల్మెట్ తీయాలో, బైక్ నడపాలో తెలియక పడే ఒక వింత అనుభవం... తర్వాత తల్చుకుని నవ్వుతాం! ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర ఆగినప్పుడు వెనుకున్నవాడు అదే పనిగా హార్న్ కొడుతుంటే... షాపింగ్ చేసి నాలుగైదు కవర్లు పట్టుకుని ఇంట్లోకి వస్తున్నప్పుడు, బైక్ కీస్ లేదా ఇంటి తాళాలు తీయాల్సి వస్తుంది. కవర్లను కింద పెట్టకూడదని మోచేతులు, గడ్డం, వేళ్లతో సర్కస్ ఫీట్లు చేస్తూ తాళం తీసే సన్నివేశం హాస్యం ఎందుకు పుట్టించదు చెప్పండి! రోడ్డుపై నడుస్తున్నప్పుడు ఏదో గుర్తొచ్చి మనలో మనమే నవ్వుకోవడం.. ఎవడైనా చూశాడేమో అని చుట్టూ చూసి గంభీరంగా ముఖం పెట్టడం!... ఇవన్నీ మన జీవితాల్లో అంతర్లీనంగా మిళితమైన హాస్యం! ఇవి కొన్ని మాత్రమే!... ఇలా మనలో మనం నవ్వుకుంటూ... ఎదుటి వాళ్ళు చేసేవి చూసుకుంటూ... మనం ఏం చేయాలో...కూడదో ప్లాన్ చేద్దాం...! చేద్దామా మరి!

అందరూ ఆనందంగా... ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ...








✦ **పి.వి. పద్మావతి మధు నిర్వితి, సికింద్రాబాద్**

**హా**'స్యానందం ఆగష్టు కవర్ పేజీ పైన కార్టూన్ అద్భుతం... తియ్యటి మకరందం- తేనెతో తేనెటీగ, పక్కనే తేనె మనసుల- 'తియ్యటి చిరునవ్వుల' సొగసరి (ప్రీతి ముకుందన్) ముఖచిత్రం ఇచ్చారు. యాదృచ్ఛికత యొక్క ఎత్తు అంటే ఇది. ఎడిటర్‌గారి సృజనాత్మకతకు హ్యాట్సాఫ్! బాచి అవార్డు-2026ల 10 కార్టూన్లు హాస్యానికి దశావతారాలుగా అద్భుతగా ఉన్నాయి. కడుపుబ్బా నవ్వు, చకితం రెండూ మాకు వచ్చాయి. అదే విధంగా సోమయాజుల స్మారక కార్టూన్ పోటీ 10 కార్టూన్లు మరో దశావతారంలా హాస్యం పండించాయి. దయాకర్ గారి రచన ద్వారా 'వివిధ సంస్కృతులలో హాస్యం' గురించి తెలుసుకున్నాము. చైనా జపాన్ భాషల్లో హాస్యంలో వ్యంగ్యం -అపహాస్యం ఉండదని తెలిసింది. టాప్ క్లాస్ కామెడీ అంటే అదే మరి. మనస్తాపం బాధ-కోపం కలిగించ కూడదు ఇతరులకు. మేము తదుపరి సంగతుల (అధ్యాయం) కోసం ఎదురుచూస్తున్నాము.

✦ **చోడవరపు విజయ కుమార్, హైదరాబాద్**

**ఆ**గష్టు ముఖచిత్రం ముచ్చటగా ఉంది. సినిమా తీద్దామా' గొలుసు సీరియల్ అలరిస్తోంది. ఈ సంచికలో కథలు బాగా నచ్చాయి. మిగతా శీర్షికలు వ్యాసాలు పసందుగా ఉన్నాయి. ముఖ్యంగా కార్టూన్లన్నీ చమత్కారంగా భలేగా ఉంటున్నాయి.

✦ **పి.వి.రమాదేవి, చెన్నై**

**ఆ**గష్టు హాస్యానందం ముఖచిత్రం చాలా బాగుంది. ముఖ్యంగా శ్రీ యండమూరిగారు హాస్యానందం నుండి అందుకున్న ప్రశంసాపత్రం గురించి చాలా గొప్పగా చెప్పారు. గొప్పవాళ్ల ఆలోచనలు గొప్పగానే ఉంటాయి అని నిరూపించారు. పైగా ఆయన రెండు మంచి కార్టూన్లకు వెయ్యి రూపాయలు ఇవ్వడం ఇంకా బాగుంది. మా అభిమాన పత్రికపై ఆయన అభిప్రాయం చదివి గర్వంగా ఫీలయ్యాము. ఈ సంచికలో పోటీలో గెలుపొందిన కార్టూన్లన్నీ చాలా బాగు న్నాయి.

✦ **కిరణ్ కుమార్, ఖమ్మం**

**హా**'య్ సానందంగాలో' చెప్పినట్లు 'సుఖశాంతులు 'డబ్బుతోనే'... అనే భ్రమలో ప్రశాంతమైన జీవితాన్ని కోల్పోయి... వాళ్ళు అనుభవించే జీవితం అనుకుంటూ మరీచికతో సహజీవనం చేస్తున్నారు. డబ్బు ఎంత 'సంపాదించాము' అని కాకుండా...'సుఖశాంతులు' ఎంత సంపాదించాం అనేది లెక్క వేయమంటే చాలామంది తెల్లమొహం వేయటం ఖాయం!' అన్న మాటలు చాలా బావున్నాయి.





Brewstark®
Clothing
Brewstark is a contemporary clothing brand offering premium shirts, jeans, trousers, and T-shirts crafted with uncompromised quality and style. Blending comfort, perfect fit, and dist inctive design, Brewstark creates versatile fashion for the passionate and ambitious
Plot # S17,
Road No.10C,
Jubilee Hills,
Hyderabad.
9000222411




మన కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో **ప్రతి నెలా** హాస్యానందంకు వచ్చిన కార్టూన్‌లలోంచి కొన్ని మంచి కార్టూన్లకు

**ఇచ్చే ప్రోత్సాహక బహుమతులు.**






'కార్టూన్ మిత్ర'
**శ్రీ కె.వి.వి.**
**సత్యనారాయణగారు**
**ఈ కార్టూన్‌కి రూ.1000/-లు**
బహుమతిగా ఇస్తున్నారు.

**అక్షజ్ఞ పబ్లికేషన్స్ వారు**
**ఒకో కార్టూన్‌కి**
**రూ.500/-లు చొప్పున**
**ఈ రెండు కార్టూన్లకు**
**1000 రూపాయలు**
బహుమతి ఇస్తున్నారు.










**శ్రీమతి నమ్మి మధుబాల (బాపు రమణల లోగిలి-ఫేస్బుక్ గ్రూప్)** కార్టూన్ కళ పై ఆరాధనతో...

ఈ మూడు కార్టూన్లకు ప్రోత్సాహక బహుమతిగా (మూడు బహుమతులు) 1000 **రూపాయలు ఇస్తున్నారు.**


మొదటి బహుమతి రూ.500/-లు



రెండవ బహుమతి రూ.300/-లు



మూడవ బహుమతి రూ.200/-లు





**శ్రీకుప్పచ్చి సుందరేశయ్య, శ్రీమతి సత్యవతి వార్లు ఈ కార్టూన్‌కి** రూ.500/-లు బహుమతిగా ఇస్తున్నారు.



కార్టూనిస్ట్ **ఎమ్.డి. రాజ్ మహమ్మద్ గారు** ఈ కార్టూన్‌కి 500 **రూపాయలు** బహుమతిగా ఇస్తున్నారు.



ప్రముఖ కార్టూనిస్ట్ **శ్రీరామ్‌శేషు** తమ కుమార్తె **మోపురు పావని** జ్ఞాపకార్థం ఈ కార్టూన్‌కి రూ. 500/-లు బహుమతిగా ఇస్తున్నారు.













కథ-కథనం
**యండమూరి వీరేంద్రనాథ్**
**యర్రంశెట్టి శాయి**

**గతంలో...** మనుషుల్ని సృష్టించడం చాలా సులభమని, భర్తతో సవాలు చేసి సరస్వతి ముగ్గురు మగ పిల్లల్ని, ఇద్దరు ఆడపిల్లల్ని సృష్టించింది. సరస్వతి సృష్టించిన మొదటి మనిషి పేరు మల్లెమాల బోసు. స్కూల్లో సైన్స్ టీచరు. సరస్వతి సృష్టించిన రెండోవాడు గూటాలపల్లి ఆనందరావు, అమ్మాయిల కోసం ఎన్ని వేషాలైనా వేయటానికి వెనుదీయక పోవటం అతడి చెడుగుణం. మూడో వాడు సాత్వికరావు, పరమ సాత్వికుడు! సరస్వతి సృష్టించిన రెండో అమ్మాయి రాధ. సాత్వికరావు ఆత్మహత్య ప్రయత్నంలో లలిత దగ్గరకు చేరతాడు. ఆనందరావు రాధని పెళ్ళి చేసుకోవాలనే తలంపుతో ప్లాన్లు వేస్తున్నే క్రమంలో...

**రాధ ఇంకా ఇంట్లోనే ఉండటం చూసి సాత్వికరావు మండి పడ్డాడు.**

**"ఇంట్లోంచి నువ్వెళ్ళిపోతావా? నన్నెళ్ళిపొమ్మంటావా?" అనడిగాడు దురుసుగా.**

**"మీరే పొండి!"**

**ఈ సమాధానం ఊహించని అతడు గతుక్కుమని- "ఈ ఇల్లు నాది... సోఫా నాది... టీ.వీ నాది... పడగ్గదిలో మంచం నాది... వంటింట్లో కంచం నాది... నీదేముందే?... నీ దగ్గరేముంది!?" అని అమితాబచ్చన్‌లా అరిచాడు.**

**"నా దగ్గర ఈ ఇంటికి అద్దె కట్టిన రసీదుంది!" శశికపూర్ లాగా సమాధానం ఇచ్చింది రాధ.**

**"బోడి ఒక రసీదు ఉంది కదా అని మిడిసి పడుతున్నావ్!"**

"చిన్నబ్యాంకు ఉద్యోగంతోనే నీకు అంత మిడిసిపాటు ఉంటే, సొంత హోటల్ నడుపుతున్న నాకు ఎంత అభిమానం ఉండాలి?"

"హోటల్! హ్హా...హ్హా... హోటల్!... బ్యాంకు ఉద్యోగం అంటే కౌంటర్లో నవ్వుతూ కూర్చుని బిల్లులు రాసుకోవటం కాదు. ఒకరోజు క్యాష్ బ్యాలెన్సు చెయ్యి. తెలుస్తుంది!"

"బ్యాంక్! హ్హా... హ్హా...బ్యాంక్! హోటల్ నడపడం అంటే బేవర్స్ గాళ్ళకి ఫ్రీగా అప్పులు ఇవ్వటం కాదు... కౌంటర్లో కూర్చొని బిల్లు వసూలు చెయ్యి. తెలుస్తుంది."

"ఏమిటే నువ్వు చేసేది? పిండి మధ్యలో వేలు పెట్టి గార్లేయట మేగా!"

"వేలు పెట్టేస్తే గారె తయారవదు. మంచి గారె తయారవ్వాలంటే శనగపిండితో సహా అన్నీ కరెక్టుగా ఉండాలి."

"గారెలు శనగపిండితో చెయ్యరు! మైదాపిండితో చేస్తారని తెలియని నువ్వు... హ్హా ...హ్హా ...హోటల్ ప్రొప్రైటర్!!"

ఎదురుగా తామిద్దరూ ప్రత్యక్షమయినా వాళ్ళిద్దరూ వాదులాడుకోవటం చూసి అనంగుడు ఆశ్చర్యపోయాడు.

"అదేమిటి అరవిందలోచనా! సాధారణంగా మనం ప్రత్యక్షమవగానే మానవులు మనకు సాష్టాంగపడి మొక్కాలి కదా?" అన్నాడు.

"నిజమేననుకోండి! కానీ వాళ్ళు మాంచి దెబ్బలాటలో ఉన్నారు. మనల్ని చూడలేదు అనుకుంటాను. కనుక మనమే వాళ్ళ ముందు కెళ్ళి నిలబడదాం!" అంది.

ఇద్దరూ రాధ, సాత్వికరావుల మధ్యకు వెళ్ళి నిలబడ్డారు.

సాత్వికరావు ఆశ్చర్యంగా చూశాడు.

"భక్తా! నీ భార్య రాధ ఉత్తమ పతివ్రత నాయనా!..." అన్నాడు అచ్చం సినిమాల్లో శివుడిలా మరుదు.

"నువ్వెవరివసలు?" అడిగాడు సాత్వికరావు కోపంగా.

"గుర్తుపట్టలేదా భక్తా? మేము దేవలోకం నుంచి వచ్చాము!"

"పండగ మామూళ్ళు ఎప్పుడో ఇచ్చేశాము... ఎళ్లెళ్ళు!" చిరాగ్గా అన్నది రాధ.

"అమాయకుడా!... మేము నిజంగానే దేవతలం! బ్రహ్మ పంపగా వచ్చాము."

అంత కోపంలోనూ సాత్వికరావుకి నవ్వొచ్చింది.

"యాక్షన్ ఇక చాల్లేవయ్యా! అసలు సంగతేమిటో చెప్పు?" అన్నాడు.

"నేను మన్మథుడను. సరస్వతి ఇచ్చిన కొన్ని శక్తులతో మనిషి రూపు దాల్చి వచ్చాను."

"మన్మథు...డు. ఇంకా నయం నీ పక్కనున్నావిడ రతీదేవి అనలేదు."

"అనటం ఏమిటి? ఆమె రతీదేవియే."

"హు! రతీదేవి! ఈమె రతీదేవియా!?... మేకప్ లేని మా హీరోయిన్ల కన్నా దరిద్రంగా ఉంది! "

"ఏ విధమైన వస్త్రాలూ, అలంకారమూ లేకపోతే...నా భార్య అద్భుతంగా ఉంటుంది నాయినా! కేవలం మీ కోసం సామాన్యురాలి వేషం వేసుకుని వచ్చింది!"


"ఇదిగో మిస్టర్! ఈ పగటి వేషాలన్నీ మన దగ్గర కాదు. మర్యాదగా వచ్చిన త్రోవనే వెళ్తారా లేదా!?"


"శివ!శివా!! అలా అనకు నాయనా! నేను నిజంగానే మన్మథుడను."

"అలాగా! అయితే నాకేమిటి నమ్మకం?"

భార్య వైపు చూసి– "వీళ్ళకి నమ్మకం కలిగించటం కోసం ఏం చేద్దాం?" అని అడిగాడు.






"కొన్ని మాయలు చూపించండి. దెబ్బకు నమ్ముతాడు!" అంది రతి.

ఓ క్షణం కళ్ళు మూసుకుని... "ఓం..." అంటూ సరస్వతి అనుగ్రహంతో చేయి పైకెత్తి పిడికిటిలోంచి విభూతి తీసిచ్చాడు.

అది చూసి సాత్వికరావు విరగబడి నవ్వి...

"ఇది మరీ ఈజీ ట్రిక్ గురూజీ! మ్యాజిక్ నేర్చుకున్న కొత్తలో మా గురువు పట్టాభిరాం గారు ఇదే ట్రిక్ నేర్పారు... కావాలంటే చూడండి!..." అంటూ తనూ గాలిలోకి చేయి లేపి ...

"ఓమ్" అంటూ బూడిద తీసి ఇచ్చాడు.

మన్మథుడు కంగారుగా... భార్య వైపు చూశాడు.

"అలా బెంబేలు పడతారేమిటి? ఇంకేవైనా మాయలు చేసి చూపించండి!" అంది.

మళ్ళీ గాలిలోకి చేయి ఎత్తి... "ఓం" అని అరిచి గులాబ్ జామ్ తెచ్చాడు.

దాన్ని తీసుకుని తిని...

"ఇది మా పి.సి. సర్కార్ జూనియర్ కూడా చేస్తాడు... పోతే గులాబ్‌జామ్‌లో ఇంగువ వెయ్యటం మొదటిసారి చూసాను!" అన్నాడు.

మన్మథునికి రోషం ముంచుకు వచ్చింది.

చటుక్కున పెరట్లోకి నడిచి అక్కడున్న ఇసుకలో నుంచి జీన్స్ ప్యాంట్ ఒకటి తీసిచ్చాడు.

ఈసారి సాత్వికరావుతో పాటూ రాధ కూడా నవ్వి..."ఇది మా రాములారి గుడి పక్కనే ఉన్న బట్టల్లేని బాబాగారు కూడా చేస్తారు." అంది.

మదనుడికి పిచ్చెక్కి.. టేబుల్ మీదున్న అట్ట పెట్టె మూత తెరిచాడు. అందులో అంతకు ముందు రోజే రాధ కొన్న సిల్క్ చీర ఉంది. కళ్ళు మూసుకుని పెట్టెను మూసి... గాలిలో పైకెత్తి– "ఓం క్రీం.హ్రీం..." అని మూత తెరిస్తే లోపల చీర మాయమయి... దాని స్థానంలో నాలుగు రాళ్ళు కనిపించాయి.


సాత్వికరావు చిరాకుపడి... "ఇవన్నీ మా రైల్వే, పోస్టల్ డిపార్ట్‌మెంట్లవాళ్ళూ చేస్తారయ్యా! పార్సిల్లో ఏం పెట్టి పంపినా... అందే సరికి రాళ్ళే వస్తాయి!" అన్నాడు.


"పది సెకండ్లలో నా చీర తిరిగి వెనక్కి పెట్టెలోకి రాకపోతే మీ నాలుగు కాళ్ళూ విరగ్గొడతాను!" అంది రాధ.

"అలాగా!... ఇప్పుడు చూడు!"అంటూ మరుడు గాలిలోకి చేయి లేపాడు. మరుక్షణంలో రాధ, సాత్వికరావు చిరిగిన బట్టలతో ఓ రోడ్డు పక్కన ఫుట్‌పాత్ మీద మురికి గుంటలో నిలబడి ఉన్నారు.

"చూశారా! క్షణాల్లో మిమ్మల్ని అడుక్కు తినే వాళ్ళుగా మార్చేశాను!" అన్నాడు నవ్వుతూ.

రాధకు నవ్వాలో, ఏడవాలో తెలీలేదు.









"ఇదేం బ్రహ్మవిద్యా! మా దేశంలో ఇలాంటి ట్రిక్ చేయటానికి ఏ తాగుబోతో, రౌడీవెధవో చాలు!" అంది వాళ్ళని చూసి జాలిపడుతూ.

"తాగుబోతులూ... రౌడీ వెధవలూ ఇలాంటి మాయలు చేయగలరా? అసాధ్యం!"

"ఏడ్చినట్లుంది! ఒకప్పటి రౌడీలే కదా ఇప్పుడు చెరువులు కబ్జా చేసి కాలేజీలూ... యూనివర్సిటీలు కట్టిన నాయకులు. అభం శుభం తెలియని గిరిజను లతో సంతకాలు పెట్టించుకుని వారిని బజారున పడేయటం లేదూ?"

మన్మథుడు ఉడికిపోయాడు.

"ఇలా అన్నిటికీ అన్నీ చెప్తే ఎలా? దేవుడన్నాక కొంచెం నమ్మక ముండాలి!" అన్నాడు బుంగమూతి పెట్టి.

సాత్వికరావు జాలిగా నవ్వాడు.

"సరే! పోనీ ఓ పని చేద్దాం...నేను కొన్ని పరీక్షలు పెడతాను. నువ్వు వాటిలో విజయం సాధిస్తే మీరు నిజం దేవతలని ఒప్పు కుంటాను".

"ఎలాంటి పరీక్షయినా పెట్టుకో! నేను రెడీ!" అన్నాడు మన్మథుడు.

"మా అన్నయ్య కూతురికి ఏదైనా మంచి స్కూల్లో ఎల్.కె.జి. సీట్ ఇప్పించు చూద్దాం!"

"అహ్హహ్హ!... అమాయకుడా! మాకు ఇదొక లెఖ్ఖా? క్షణాల్లో చేస్తాం!" అంటూ మాయమైపోయి గంటసేపటి తరువాత తిరిగి ప్రత్యక్షమయ్యారు.

"ఈ ఒక్కటీ కొంచెం కష్టంగా ఉంది!... ఇంకోటేదైనా అడుగు!" ఇబ్బందిగా అన్నాడు.


"ఆల్‌రైట్!... నా స్కూటర్ మీద సిటీలో ఓ రౌండ్ కొట్టిరా!" అన్నాడు.

మన్మథ్ ఆశ్చర్యపోయి..."మరీ ఇంత తేలిక పరీక్షా?! ఇంకేదైనా కష్టమయినది అడుగు! పర్లేదు!!" అన్నాడు జాలిగా.

"ఈ చిన్నది చాల్లెండి!" అంటూ స్కూటర్ తాళం ఇచ్చాడు.

భార్య చూస్తూ ఉండగా... స్కూటర్ మీద రివ్వు మంటూ వెళ్లి రెండు నిముషాలయినా అవ్వక ముందే... స్కూటరు ఆటోలో వేసుకొని కుంటుతూ తిరిగి వచ్చాడు.

**(స్కూటర్ మీద సిటీలో తిరిగితే పరిణామం వచ్చే సంచికలో...)**





# ఫ్రీ... ఫ్రీ...

చయునం అరుణ శర్మ
8374084741

**"ఏమండీ ఇది విన్నారా!... తిమ్మన సిస్టర్స్ వాళ్ళ ప్రకటన. ఒకటి కొంటే మరొకటి ఫ్రీ అట కదా... ఒక నాలుగు చీరలు కొంటే నాలుగు చీరలు ఉచితంగా వస్తాయి." టీవీలో యాడ్ చూసి సంబరంగా చెప్పింది మంగతాయారు.**

**"ఊరికే ఎందుకిస్తారే ఫ్రీ? బిల్లులో రెండు చీరల రేటు వేస్తారు!..." చెప్పబోయేడు సుబ్రావ్.**

"పొన్నై షాపింగ్‌మాల్ యాడ్ చూశారా!... పదివేలు పెట్టి కొంటే... వెయ్యి రూపాయల బట్టలు ఫ్రీ! ఆషాఢం ఆఫరు నేను వెళ్తున్నాను, ఎప్పుడైనా ఒక్క రూపాయైనా సంపాదించేవా? అంటారు కదా! ఇప్పుడు పదివేలు పెట్టి కొని... వెయ్యి రూపాయలు సంపాదిస్తాను చూడండి... నా తెలివి తేటలు!" మంగతాయారు మాటలకు తల పట్టుకున్నాడు సుబ్రావ్.

"ఇప్పుడు పదివేలు ఎక్కడివి? నాదగ్గర డబ్బులు లేవు!" విసుక్కున్నాడు సుబ్బారావు.

✦✦✦

"ఏమండీ! గ్రాండ్ శ్రావణం సేల్ అట... బొమ్మిడి బ్రదర్స్ వాళ్ళు ఆఫర్ ఇస్తున్నారు...ట్వంటీ ఫైవ్ పెర్సెంట్ ఆఫర్!... మీరు పిల్లల ఫీజుల కని ఉంచిన డబ్బు పెట్టి బట్టలు కొనేసేను!... ఎంత లాభమో!..." ఆనందంతో చెబుతోంది మంగ.

"లాభం గూబల్లోకి దిగింది! ఇదంతా మోసమే... నా మాట వినవే... ఇంట్లో రూపాయి కూడా మిగలడం లేదు!" మొత్తుకున్నాడు సుబ్బారావు.

"గ్రైండర్ కొంటే మిక్సీ ఫ్రీ... బకెట్ కొంటే మగ్గు ఫ్రీ... ఏమిటీ ఆఫర్లు? ఏదో ఒకటి చెయ్యాల్సిందే!" అనుకున్నాడు సుబ్బారావు.

ఫ్లాష్‌లా ఒక ఐడియా వచ్చింది.

"మంగా! పన్ను పోటు అని రోజూ అంటున్నావు కదా?... నా స్నేహితుడు ఒకడు ఇక్కడే హాస్పిటల్ పెట్టేడట... ఫీజులో కన్సెషన్ ఇస్తున్నాడు... చూపించుకోవడానికి వెళ్దామా?" అన్నాడు సుబ్బారావు భార్యతో.

కన్సెషను అనగానే ఎగిరి గంతేసి–

"పదండి...వెళ్దాము!" అంటూ బయల్దేరింది మంగ భర్తతో.

"రండి! రండి... మీ కోసమే మేమున్నాము" అంటూ మంగని కూర్చోమని చెప్పి నోటికి మత్తు ఇంజక్షన్ ఇచ్చేడు డాక్టరు.

సుత్తి కత్తి వంటి పరికరాలు చూసి కళ్ళు మూసుకుంది మంగ.

డాక్టరు పీకడం మొదలుపెట్టి రెండు గంటలైంది, నొప్పి భరించలేక పోతోంది మంగ.

"ఇంక కళ్ళు తెరవండి!" అన్నాడు డాక్టరు.

తల దిమ్మెక్కి పోతుంటే కళ్ళు తెరిచింది.

ఎదురుగుండా బేసిన్‌లో మూడు పళ్ళు చూసి కెవ్వున అరిచింది మంగ.

"ఆఫరమ్మా... ఆఫరు! ఒక పన్ను మీరు తీయించుకుంటే రెండు పళ్ళు మేము ఫ్రీగా తీసేము... చూసేరా! మీకు ఎంత ఖర్చు కలిసి వచ్చిందో!" డాక్టరు మాటలకు బావురుమంది మంగ.



# బాచి అవార్డు -2026 పురస్కారం మరియు శ్రీసోమయాజుల శివరామయ్య, హైమవతి స్మారక కార్టూన్ల పోటీ విజేతలకు బహుమతి ప్రదానోత్సవం!

**హా**స్యానందం సౌజన్యంతో ఆంధ్రప్రదేశ్ కార్టూనిస్టుల సంఘం(ఆకాశం) ప్రెసిడెంట్, శ్రీ బాచి గారు వారి తల్లిగారు– శ్రీమతి అన్నం భాగ్యవతి పేరిట, శ్రీఎస్.వి.రమణ గారు వారి తల్లి దండ్రులు శ్రీసోమయాజుల శివరామయ్య, హైమవతి వార్ల స్మారకంగా నిర్వహించిన కార్టూన్ల పోటీ విజేతలకు బహుమతి ప్రదానోత్సవం ఆగస్టు 15న విజయవాడలో బాలోత్సవ భవనంలో సాయంత్రం 6 గంటలకు వైభవంగా జరిగింది.

ముఖ్యఅతిథిగా సీనియర్న్యాయవాది, మెంబర్, బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ శ్రీ బీవీ కృష్ణారెడ్డి, ఆత్మీయ అతిథులుగా– శ్రీయుతులు రిటైర్డ్ ప్రిన్సిపాల్, ఆర్టిస్ట్, కార్టూనిస్ట్ శ్రీఅన్నం రవీంద్రనాథ్, ప్రఖ్యాత కార్టూనిస్ట్ శ్రీఏవీఎమ్గారు, పోటీ నిర్వాహకులు శ్రీబాచి వేదికనలంకరిచారు.



కార్టూన్ కళని ఎంతగానో ప్రేమించే శ్రీ ఎస్.వి. రమణగారు ప్రతియేట ఇస్తున్న, శ్రీసోమయాజుల శివరామయ్య, హైమవతి పురస్కారం, ఈ యేడాది ప్రముఖ కార్టూనిస్టు శ్రీ శేఖర్ గారికి ముఖ్య అతిథి అందించారు.

కార్టూన్ పోటీలలో బహుమతి పొందిన కార్టూనిస్టులకు నగదు బహుమతి, ప్రశంసాపత్రం ముఖ్య అతిథి అందజేసారు.

కార్టూనింగ్లో 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రముఖ కార్టూనిస్టు శ్రీ జి. యస్.ఆర్.గారికి అభినందిస్తూ అతిథులు సత్కరించారు.

సభానంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన విందు అందరూ కలిసి ఆరగించారు.

**–కె.ఆర్. ప్రకాష్ రాజు**



## కార్టూనిస్ట్గా యాభై సంవత్సరాల ప్రయాణం

ప్రముఖ కార్టూనిస్ట్ శ్రీ జీ.ఎస్.ఆర్...అంటే జి.సీతారామరావు గారు కార్టూనిస్ట్గా 50 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా విజయవాడలో ఆగస్టు 15న జరిగిన బహుమతి ప్రదానోత్సవం కార్యక్రమంలో ఆయనను సీనియర్ న్యాయవాది శ్రీ బీవీ కృష్ణారెడ్డి గారు, ప్రఖ్యాత కార్టూనిస్ట్, శ్రీ ఏవీఎమ్గారు మరియు 'ఆకాశం' అధ్యక్షులు శ్రీ బాచి గారు అభినందిస్తూ సత్కరించారు.

1976 ఆగస్ట్ 7న సినీహెరాల్డ్ పత్రికలో ప్రచురితమైన కార్టూన్తో ప్రారంభమయిన ఆయన ప్రయాణం దాదాపు 67 దిన, వార, పక్ష, మాస, త్రైమాసిక పత్రికలలో కథలు, కవితలు, వ్యాసాలు, కార్టూన్లు, బొమ్మలు ప్రచురించబడ్డాయి. ఇంతవరకు 7పుస్తకాలు ముద్రించబడ్డాయి. శ్రీబాపుగారు కొన్నింటికి ముఖచిత్రాన్ని అందించారు. స్వాతి పత్రిక నిర్వహించిన సరసమైన కార్టూన్ల పోటీలో ప్రథమ బహుమతితో పాటు ఇంకా చాలా బహుమతులు పొందారు.

ఆయన కలం నుంచి మరిన్నీ మంచి కార్టూన్లు వెలువడాలని హాస్యానందం అభినందిస్తుంది.



# బండ మీద చీమల బారు

రామకూరు లక్ష్మీమణి
8885428841

**ఇది మకతిక, మాలోకంల కథ.**

**మకతిక మన స్టోరీలో హీరో. మాలోకం హీరోయిన్. వాళ్ళ పేర్లేమిటి అలా ఉన్నాయి అనుకుంటున్నారా? అదంతే అండి... వాళ్ళ పేర్ల లాగే, వాళ్ళు చేసే పన్లు కూడా అలాగే ఉంటాయి.**

✦✦✦

మాలోకం దుఃఖంలో ఉంది. చెప్పలేని దుఃఖంలో ఉంది. ఆమె తన దుఃఖానికి కారణమైన చీమల్ని చూస్తోంది...

ఒకటే కళ్ళు తుడుచుకుంటోంది. మధ్యమధ్యలో చీమల్ని చూస్తూ ఉంది.

కళ్ళల్లో నీళ్లు ఊరుతూ ఉండటం వలన మళ్ళీ మళ్ళీ తుడుచుకుని మరీ చూస్తోంది.

అసలు సంగతి ఏమిటంటే పొద్దున్నే బట్టలు ఉతుకుదామని అన్నీ తీసుకొచ్చి పెరట్లో ఉన్న బట్టలు ఉతికే రాతి బండ మీద పడేసింది.

తర్వాత వంటిట్లో ఏదో పనులు చేసుకోడానికి వెళ్లి బట్టలు ఉతకడం గురించి మర్చిపోయింది.

ఇంతలో తనకిష్టమైన నీలికళ్ళ నల్లపిల్ల ధారావాహిక టీవిలో వస్తూంటే చూస్తూ కూర్చుంది.

ఇంకా అలా ఒకదానివెంట ఇంకొకటి ధారావాహికలు వస్తూ... స్తూ...నే... ఉన్నాయి.

కాసేపు అయిన తర్వాత బట్టల సంగతి గుర్తుకొచ్చి పెరట్లోకి వెళ్లి చూసింది... అక్కడ బట్టలు వేసిన బండ మీద చీమలు వరుస కట్టాయి.

అది చూసి ఒక్క కేక పెట్టింది.

భర్తని పిలిచింది.

“ఏమండీ !! ఘోరం జరిగి పోయింది ఇటు చూడండి...మన బట్టల మీద చీమలదండయాత్ర చేశాయి..వాటిని ఎదుర్కొనడం ఎట్లా?” అంటూ అరిచి గోల చేసింది.

మకతికకి అసలే తిక్కగా ఉంది ఆ రోజు. మన భారతదేశం వాళ్ళు కర్రా, బంతీ... అదేనండీ క్రికెట్ ఆటలో పరాజయం పొందారని కోపంగా, దుఃఖంగా కూడా ఉంది. అటు వైపు వాళ్ళు అన్నీ నాలుగులు, ఆరులూ వేసి మొత్తం మన ఆటగాళ్ళని ఇంటికి పంపేశారు అనే బాధలో ఉన్నాడు. దిగాలుగా కూర్చుని ఉన్నాడు.

ఇంతలో మాలోకం వచ్చి చీమల దండయాత్ర గురించి చెప్పేటప్పటికీ మకతిక ఒక్క టెంకిజెల్ల ఇచ్చాడు మాలోకం నెత్తిన.

“అబ్బా!”అంటూ మంట పెడుతున్న నెత్తిని తడుముకుంటూ మాలోకం ఏడుస్తూ అక్కడ్నించి పెరట్లోకి వెళ్ళింది.

కోపంలో మాలోకంని కొట్టినందుకు బాధపడి కాసేపటికి తాను కూడా పెరట్లోకి వచ్చాడు మకతిక.

అక్కడ బట్టల దగ్గరున్న చీమల బారుని చూస్తూ కళ్ళు తుడుచు కుంటున్న మాలోకంని చూసి జాలిపడి దగ్గరకెళ్ళి సముదాయించాడు

“చీమల్ని అక్కడ్నించి నీళ్లు పోసి తోసేయచ్చు కదా! అలా వాటిని ఎంతసేపు చూస్తూ కూర్చుంటావు?” అడిగాడు కళ్ళు తుడుస్తూ.


“అయ్యో అపచారం అండీ... నిన్ననే దూరదర్శన్‌లో ప్రవచనాలు చెప్పే అయన చీమలకి కూడా అపకారం చెయ్యకూడదు...పాపం వస్తుంది అని చెప్పారండి...ఎలా ఇప్పుడు?”

“సరే అఘోరించు!! ఆ చీమల్ని చూస్తూ కూర్చో!... ఎంతసేపు కూర్చుంటావో...” అంటూ కోపంతో మరో టెంకి జెల్ల ఇచ్చి అక్కడ్నించీ కోపంతో మకతిక లోపలికి వెళ్లి పోయాడు.

ఇదంతా గమనిస్తున్న చీమలు తమలో తాము మాట్లాడు కున్నాయి...

అప్పటికప్పుడు ఒక సభ ఏర్పాటు చేసుకున్నాయి.

అందులో ఆడచీమలూ, మగచీమలూ మకతికని దుమ్మెత్తి పోశాయి.




తమ యజమానురాలిని అలా టెంకి జెల్ల కొట్టడం తప్పు! వెంటనే అతనిని శిక్షించాలి అంటూ అరిచాయి.

ఒక తెలివైన ఆడచీమ ఇంకొక చర్చని లేవదీసింది!

“అసలయినా మగవాళ్ళని మాత్రమే అలా టెంకిజెల్ల తల మీద కొట్టాలని మా పెద్దమ్మ చెప్పింది... ఆడవాళ్ళని అలా తలమీద టెంకి జెల్ల ఇవ్వకూడదట పాపం!... ఆ ఇల్లాలు చూడండి ఎలా ఏడుస్తోందో... చాలా బాధగా ఉంది.” అంటూ సానుభూతి మాటలు పలికింది.

మిగతా ఆడచీమలన్నీ దానికి మద్దతు ఇచ్చాయి.

"అవును!! అవును!! ఆడవాళ్ళని కొడితే మేము ఊరుకోము..." అంటూ నినాదా లిచ్చాయి..

"అయినా తప్పంతా ఆ యజమానిదే కదా! భార్యకి తెలియకుండా బెల్లం ముక్కలు తీసు కుని తినడమే కాదు, అవి జేబులో ఎందుకు పెట్టుకున్నాడు?"

"పైగా తప్పు తాను చేసి... టెంకిజెల్ల భార్య కిస్తాడా" అంటూ ఇంకొక విప్లవ చీమ గొంతుకు ఆర్చుకుపోయేట్లు గట్టిగా అరవడం మొదలు పెట్టింది.

ఇంతలో మగచీమలూ అరవడం మొదలు పెట్టాయి...

"ఏమిటీ మమ్మల్ని మాత్రమే కొట్టాలా! మిమ్మల్ని ఏమీ అనగూడదా?" అంటూ అవి కూడా అరుస్తూ గోల గోలగా అటూ ఇటూ తిరుగుతూ అరుస్తూ దారి తప్పి బండ కిందకి వెళ్లాయి.

బలే...బలే..శాస్తి అయ్యిందిలే అనుకుని ఒక దాన్ని ఒకటి చూసుకుని నవ్వుకున్నాయి ఆడచీమలు.

వాటిని అటు వెళ్ళనిచ్చి... ఆడచీమలన్నీ ఎంచక్కా మకతిక జేబులో ఉన్న మిగిలిన బెల్లం ముక్కని తినేయడం మొదలు పెట్టాయి.

మొత్తం బెల్లం తినేయడం అయ్యాక పొట్టలు భారమయి కడుపుతో ఉన్న స్త్రీలలాగా నెమ్మదిగా భారంగా నడుస్తూ, అలా, అలా బండకిందకి వెళ్లాయి.

అక్కడే కూర్చున్న మాలోకం బట్టలు ఎలా ఉతకాలా అని ఆలోచిస్తోంది.

తేరిపారా చూస్తున్న ఆమెకి అక్కడ చీమలు లేక పోవడం గమనించింది...

"అమ్మయ్య! దేవుడా రక్షించావు...చీమల్ని చంపి పాపం మూటకట్టుకోకుండా కాపా డావా స్వామీ....ఎంతమంచి వాడవురా ఎన్ని నోళ్ళ పొగడుదురా స్వామీ కన్నయ్య... గోవిందా, శ్రీరామా...నిన్నెన్ని నోళ్ళ పొగడు దురా..." అంటూ గట్టిగా పాట అందు కుంది..



ఆ పాట విన్న చీమలు మరింత దడుసుకుని ఇంకా ఇంకా బండ కిందకి దూరిపోయాయి చెవులు మూసుకుంటూ... అది వేరే సంగతి అనుకోండి.

“చీమకి కూడా అపకారం చెయ్యని నాకు పాపం తగలకుండా కాపాడావా స్వామీ...” అంటూ రాని కన్నీళ్ళని చీరచెంగుతో తుడుచు కుంటూ బట్టలు ఉతకడానికి ఉపక్రమించింది.

ఇంతలో భర్త తనని జెల్ల కొట్టిన సంగతి గుర్తుకొచ్చింది.

ఎలాగైనా కసి తీర్చుకోవాలని... పళ్ళు నూరింది.

భర్త తొడుక్కున్న షర్ట్ తీసింది...

అది జిగట జిగటగా అనిపించింది.

అందులో బెల్లం ముక్క.. పెట్టుకున్నాడు కాబోలు అందుకే బట్టలకి చీమలు బారులు కట్టాయి అని అర్థమయ్యింది.

తప్పు తనది పెట్టుకుని నామీద చెయ్యి చేసుకుంటాడా అని మకతిక మీద కోపం వచ్చింది.

కోపం నషాళానికి అంటింది.

ఆ కోపం అంతా షర్ట్ మీద చూపింది.

దబా...దబా... బాదింది బండకేసి!

అంతే కాసేపటికి చిరుగులు పడ్డ షర్ట్ చేతిలో ఉంది.

ఇంతలో మాలోకం ఏం చేస్తోందా... అని చూద్దామని వచ్చిన మకతిక దృష్టిలో పడింది చిరిగిన షర్ట్.

అది చూసిన మకతిక ముఖం ధుమధుమ లాడిస్తూ టెంకి జెల్ల ఇవ్వబోయి ఊరుకున్నాడు.

బెల్లం తిన్నందుకు మళ్ళీ తననే తిడు తుందేమో అని.


బండ కింద దాక్కున్న ఆడ చీమలన్నీ నృత్యాలు చెయ్యడం మొదలు పెట్టాయి.

మగ చీమలు ఉడుక్కున్నాయి.

కాసేపయిన తర్వాత అన్నీ మర్చిపోయి, పక్కింట్లో ఏమన్నా తినటానికి కనబడుతుందే మోనని వరుస కట్టాయి.




# నేను AI














రాత, గీత
BOMMAN

మన చుట్టు పక్కల సాదా సీదా జనాలతో
పాటూ... మందు బాబులు,
విందు బాబులతో పాటు... బడా బాబులు,
బడాయి బాబులూ ఉంటారు...
వీళ్లలో ఈ **బడాయి బాబుల బడాయే**
మన కథకి మూలం!





# అందరూ అందరే!

దినవహి సత్యవతి
9790752180

**"పంకూ... ఓ పంకూ!... ఎక్కడున్నావు?" మూడుసార్లు పిలిచినా బదులు రాకపోయేటప్పటికి... గట్టిగా అరిచాడు జంబుకం.**

**"అబ్బబ్బా! పనిలో ఉన్నానండీ. దేనికీ హడావిడి పడుతున్నారు?" వంటింట్లోంచి అదే స్థాయిలో బదులిచ్చింది, భర్త చేత ముద్దుగా పంకూ అని పిలవబడే పంకజం.**

**"ఆఫీసుకి బయలుదేరుతున్నాను. ఇవాల్టికి టిఫినూ... మధ్యాహ్నం భోజనం అక్కడ క్యాంటీన్ లోనే తినేస్తానులే. నువ్వు అట్టే అవస్థపడకు. వచ్చి తలుపేసుకో!" భార్యకు వినపడేలా చెప్పి, బ్యాగు తీసుకుని వడివడిగా కదిలాడు.**

"ఆ సరే..." అనేసిన పంకజానికి హఠాత్తుగా ఏదో గుర్తొచ్చి, ఎక్కడ పని అక్కడే వదిలేసి... "ఏవండీ... ఆగండి! నా మాట వినండి, ఆఫీసుకి వెళ్ళొద్దు!" అంటూనే కొక్కానికి తగిలించి ఉన్న ఇంటి తాళాల గుత్తి అందుకుని బొడ్లో దోపుకుంటూ... ఆటోమేటిక్ లాక్ ఉన్న తలుపు ధడేలున మూసి, పరుగెత్తింది.

అప్పటికే ఇంటి దగ్గరే ఉన్న బస్టాండ్ చేరుకున్నాడు జంబుకం.

సరిగ్గా జంబుకం బస్సెక్కబోతుంటే... ఒక్క ఉదుటున వెళ్ళి జబ్బ పట్టుకుని కిందకి లాగేసింది.

అంతే! భార్యాభర్తలిద్దరూ ధామ్మంటూ క్రిందపడి...

"చచ్చాం బాబోయ్!" అని అరిచారు.

"చచ్చింది మీరు కాదు మేము! ముందా మాటలాపి మాపైనుంచి లేస్తారా ఇక్కడ ఊపిరి ఆగిపోయేలా ఉంది." అంటూ తమపైన పడిన ఆ జంటని విసురుగా తోసారు వాళ్ళ క్రింద నలిగిపోతున్న వాళ్ళు.

"ఎవర్రా తోసింది?" తోకతొక్కిన త్రాచులా లేచాడు జంబుకం.

"ఆఁ... మరి తొయ్యక కావలించుకోవాలా? ఆ చూపేంటీ అదేదో తప్పంతా మాదైనట్లు?" జంబుకాన్ని గుర్రుగా చూస్తూ వెళ్ళిపోయారు వాళ్ళు.

"ఇక ఆపి ఇంటికి పదండి ముందు!..." భర్త చెయ్యి పట్టుకుని గుంజింది.

"ఇంటికెందుకే ఆఫీసుకి వెళ్ళొద్దా?..." విసుక్కుంటూ చెయ్యి విదుల్చుకోవడానికి ప్రయత్నించాడు.

"ఇకపై ఆఫీసు లేదూ... గీఫీసూ లేదు. నోర్మూసుకుని పదండి!" గదిమింది జంబుకం చెయ్యి పైన పట్టు బిగిస్తూ.

"అబ్బా! వదలవే చెయ్యి నెప్పెడుతోందీ..." భార్య ఉడుము పట్టు నించి తప్పించుకోవడానికి ప్రయత్నించి విఫలుడయ్యాడు.

మొగుణ్ణి బరబరా ఇంటికి లాక్కొచ్చి...

"ఇకనుంచీ మీరు ఆఫీసుకి వెళ్ళాల్సిన పనే లేదు... తెలిసిందా?" రొప్పుతూ మొగుడి ప్రక్కనే కూలబడింది.

తమ ముప్పైయ్యేళ్ళ సంసారంలో తనని పల్లెత్తు మాట కూడా అనని పంకూ ఇవాళ ఇలా ఎందుకు ప్రవర్తిస్తోందో, అసలేం జరుగుతోందో అర్థంకాని అయోమయంలో పడిన జంబుకం...

'కొంపదీసి పంకూకి మతిగానీ పోయిందా ఏమిటీ? ఈమధ్య గమనిస్తున్నాను కదా చాలా విషయాలు మరిచిపోతోంది...' ఆ ఆలోచనకే గజగజా వణికాడు.

పంకజం దగ్గరగా జరిగి, వీపు నిమురుతూ...

"నా ప్రియమైన పంకూ! నేను అర్థం చేసుకోగలనే నీ పరిస్థితి. ఇంతకీ ఉదయం మందులు వేసుకున్నావా? ఉండు తెస్తాను!" గబగబా వెళ్ళి మందుల డబ్బా, మంచినీళ్ళు తెచ్చి భార్యకిచ్చాడు.


"అయ్యో! భగవంతుడా!" కుడిచేత్తో నుదురు కొట్టుకుని, "మీతో నేను కాబట్టి వేగుతున్నాను కానీ మరొకరైతేనా, హూ..." దీర్ఘంగా నిట్టూర్చి, భర్త చేతిలోంచి ట్యాబ్లెట్లూ, మంచినీళ్ళ గ్లాసూ అందుకుని ప్రక్కనే చెక్కబల్ల పైన పెట్టి...

"పదండి టిఫిన్ చేద్దాం!" వంటింటివైపు కదిలింది.

'నా అనుమానం నిజమే, దీనికి మతిమరుపు ఎక్కువవుతోంది...లేకపోతే డాక్టర్ ఇచ్చిన మాత్రలు కూడా తనవి కాదంటుందా?... ఇక ఆలస్యం చెయ్యకూడదు. దీని మతిమరుపు డాక్టర్‌కి చూపించాల్సిందే!' అనుకున్నాడు.

అటు పంకజం కూడా సరిగ్గా అదే అనుకుంది.

ఆ మర్నాడు అనుకోకుండా అమెరికాలో



ఉంటున్న పంకజం తమ్ముడు, సత్యానందం, అక్కా బావలని చూసిపోదామని వచ్చాడు.

"ఏరా సత్తూ! ఏంటిలా హఠాత్తుగా ఊడి పడ్డావు? ఇన్నాళ్ళకి తీరుబడైందా మమ్మల్ని చూడడానికి?" తమ్ముణ్ణి ఆప్యాయంగా కౌగ లించుకుని కుశలమడిగింది పంకజం.

మధ్యాహ్నం భోజనాలయ్యాక, పంకజం వంటింట్లో ఉన్నప్పుడు, జంబుకం నెమ్మదిగా బావమరిది పక్కన చేరి, క్రితం రోజు జరిగిన సంఘటన చెప్పి...

"సత్తూ! మీ అక్కకి మతిమరుపు వచ్చిందని పిస్తోందిరా!" అన్నాడు దిగులుగా.

"అయ్యో! అవునా? దిగులుపడకండి బావ గారు!... నేను కొన్నాళ్ళు ఇక్కడే ఉండి అన్నీ సరిచేస్తాను!" భరోసా యిచ్చాడు.

కాసేపు కబుర్లు చెప్పాక నిద్రపోవడానికి వెళ్ళిపోయాడు జంబుకం.

వంటింట్లో పని ముగించుకుని, హాలులో టి.వి. చూస్తున్న తమ్ముడి ప్రక్కన అలసటగా కూలబడి, ముఖానికి పట్టిన చిరు చెమటను పవిటచెంగుతో ఒత్తుకుంది పంకజం.

"అలసిపోయావా అక్కా!... నీ ఆరోగ్యం బాగానే ఉందా?" పంకజాన్ని నిశితంగా చూస్తూ అడిగాడు.

"నాకేమైందిరా గుండ్రాయిలా, నిక్షేపంలా ఉన్నాను. నా దిగులంతా మీ బావగురించే!... ఈ మధ్య అదోలా ఉంటున్నారు. చాలా విష యాలు మర్చిపోతున్నారు!" దిగులుగా అంది.


'ఇదేమిటీ ఇటు అక్కేమో బావకి మతి మరుపు అంటోంది... అటు బావేమో అక్కకి మతిమరుపు అంటున్నాడు, అసలింతకీ ఎవ రికి మతిమరుపు? ఇదేదో చూడాలి త్వరగా!' అనుకున్నాడు సత్యానందం.


ఆ మర్నాడే, తన స్నేహితుడు, కిషోర్‌కి ఫోన్ చేసి, విషయమంతా చెప్పి...

"వీలు చేసుకుని ఒక్కసారి మా అక్కా, బావ లని చూడడానికి రాగలవా? ప్లీజ్!" బ్రతిమి లాడుతున్న ధోరణిలో అడిగాడు.

"సారీ రా! ప్రస్తుతం అత్యవసరమైన పని మీద ముంబైలో ఉన్నాను. ఇక్కడే ఇంకో పది రోజులవ్వచ్చు!"

"పోనీ ఇంకెవరైనా నీకు తెలిసిన మంచి డాక్టర్ ఉంటే చెప్పగలవా?"






"సరే! నా స్నేహితుడు భాస్కరాన్ని పంపిస్తాను. అతను కూడా మంచి డాక్టర్!"

"థ్యాంక్స్ కిషోర్!" ఫోన్ పెట్టేసాడు సత్యానందం.

మర్నాడు సుమారు పదిగంటలకి, తలుపు చప్పుడైతే తీసిన సత్యానందానికి, ఎదురుగా తెల్లని దుస్తుల్లో ఉన్న ఒక వ్యక్తి కనిపించాడు.

"ఓ మిస్టర్ భాస్కర్! రండి రండి... మీ కోసమే ఎదురు చూస్తున్నాను!" సాదరంగా ఆహ్వానించాడు సత్యానందం.

"అరే! నా పేరు మీకెలా తెలుసు?" ఆశ్చర్యపోయాడు భాస్కరం.

'ఇదేమిటీ ఇలా అడుగుతున్నాడు? కిషోర్ ఏమీ చెప్పకుండానే ఇతడిని పంపించాడా ఏమిటీ?' అనుకుని..."మీరు భాస్కరమే కదా?" అనుమానంగా అడిగాడు.

"ఆ... ఆ... అవునవును నేనే... నేనే... ఇప్పుడు ఆస్పత్రినుంచే వస్తున్నాను. ఇంతకీ ఎవరికీ మతిమరుపూ ఇక్కడ?..." ఇల్లంతా కలియజూస్తూ ఆరా తీసాడు.

"అదీ..." సత్యానందం ఏదో అనబోయే లోగా బయట కలకలం వినిపించింది.

ఎవరో చూద్దామని సత్యానందం లేవబోతుంటే, బిలబిలమంటూ తెల్లదుస్తులు వేసుకున్న ఒక ఐదుగురు లోపలికి వచ్చి...

భాస్కరాన్ని చూడగానే– "అదిగో వాడే పట్టుకోండి, పట్టుకోండి... లేకపోతే మళ్ళీ తప్పించుకుని పారిపోతాడు!" అరుస్తూ అతడి వైపుకి పరిగెత్తారు.


"అక్కడే ఆగండి! ఒక్క అడుగు ముందుకు వేసినా మర్యాదగా ఉండదు. ఆయనెవరను కుంటున్నారు? ఒక ప్రముఖవైద్యుడు!..." అరిచాడు సత్యానందం.

వాళ్ళు ఇంటి కప్పెగిరిపోయేలా ఫెళ్ళున నవ్వి... "ఎవరూ డాక్టర్? వీడా? మూడ్రోజుల క్రితం వీడు పిచ్చాస్పత్రినుంచి పారిపోయాడు. అప్పటినుంచీ వీణ్ణి వెతకని చోటంటూ లేదు. ఆఖరికి ఇక్కడ ఉన్నాడని ఎవరో సమాచారమందిస్తే పరిగెత్తుకొచ్చాము. తప్పుకోండి" అడ్డుగా నిలుచున్న సత్యానందాన్ని ప్రక్కకి నెట్టి, భాస్కరం అనే సదరు వ్యక్తిని, గట్టిగా పట్టుకుని తీసుకెళ్ళిపోయారు.

గందరగోళం విని... అక్కడికి వచ్చిన పంకజం... "ఒరే తమ్ముడూ ఏంటీ గోల? అదేంటీ అతనెవరు, ఎందుకతన్ని వాళ్ళలా చేతులు కట్టేసి లాక్కెళుతున్నారు? ఇంతకీ ఎవరో నీ స్నేహితుడు వస్తాడని చెప్పావు, ఇంకా రాలేదా?" ప్రశ్నల వర్షం కురిపించింది.

"ఏమైందే పంకూ! అంతలా అరుస్తున్నావు? అదంతా సత్తూ చూసుకుంటాడుగానీ, నాకవతల ఆఫీసుకి టైమవుతోంది త్వరగా వచ్చి టిఫిన్ చేసి పెట్టు. లంచ్ ఆఫీసులో చేస్తాలే... అట్టే హైరాన పడకు!" అంటూ వెనకాలే వచ్చాడు జంబుకం.

జరుగుతున్నదంతా చూసి మతిభ్రమించిన వాడిలా...'ఇంతకీ నేనెవరిని? ఎక్కడున్నాను?" అంటూ సంధి ప్రేలాపన మొదలెట్టిన బావమరిదిని చూసి, 'సత్తూ వ్యవహారం చూస్తుంటే, పంకూతో పాటు వీడికీ మతి తప్పినట్లుంది' అనుకున్నాడు కొన్నాళ్ళ క్రితం రిటైరైనా ఇంకా ఆఫీసుకి వెళ్ళాలని రోజూ హడావిడి పడే జంబుకం!






## విధిలిఖితం

**దేవానంద్ తనంత అదృష్టవంతుడు ఈ భూ ప్రపంచంలో ఎవరూ వుండరని మార్నింగ్ నుండి ఇప్పటి వరకు ఎన్నోసార్లు అనుకున్నాడు. అలా ఏ విషయంలో అనుకున్నాడో తెల్సుకోవాలంటే అతగాడి ఘన చరిత్రను ఒకసారి తిరగేయాల్సిందే! మరైతే తిరగేద్దామా?...**




దేవానంద్ భార్య చెంగమ్మ ఏడాది క్రితం చెప్పాపెట్టకుండా చనిపోయింది. ఆయనకి పుడు పెళ్లీడు కొచ్చిన ఓ కూతురు వుంది... పేరు విభిన్న. ఆ పిల్లకి పెళ్లి చేసి శేష జీవితాన్ని మాత్రం తనకి ఇష్టమొచ్చినట్టు బతకాలని... గట్టిగా నిశ్చయించుకున్నాడు.

ఇది ఇలా వుండగా... దేవానంద్ ఆఫీసులో విక్రుతి అనే పాతికేళ్ళ అమ్మాయి కొత్తగా జాయిన్ అయింది. ఆమె చాలా అంటే చాలా అందంగా వుంటుంది. ఆ అమ్మాయిని పెళ్లి చేసుకునేవాడు చాలా లక్కీ ఫెలో అని ఆఫీస్‌లో అందరితో పాటు దేవానందూ అనుకున్నాడు.

ఆ అమ్మి ఆఫీస్‌లో అందరి కంటే దేవానంద్‌తో చనువుగా ఉండడంతో తనకి ఆ అమ్మాయిని పెళ్లి చేసుకోవాలన్న దుర్బుద్ధి పుట్టింది...

వన్ ఫైన్ డే ధైర్యం చేసి దేవానంద్ తన దుర్బుద్ధిని విక్రుతి తో షేర్ చేసుకున్నాడు.

రెండు రోజుల్లో ఆలోచించుకుని చెప్తాను అని మూడో రోజు సిగ్గుపడుతూ వచ్చి... ఒకే అని చెప్పేసింది విక్రుతి.

అందంగా వున్న అమ్మాయినే మాత్రమే పెళ్లి చేసుకోవాలనే కోరిక దేవానంద్ కు సెవంత్ క్లాస్ చదివే రోజుల్లో నుండే వుండేది... కానీ దండిగా కట్నం ఇవ్వడం వల్ల తన మేనమామ కూతురైన చెంగమ్మను పెళ్లి చేసుకోవాల్సిన దుస్థితి వచ్చింది. చెంగమ్మ అందంగా వుండేది కాదు. కట్నానికి కక్కుర్తి పడి నాట్ బ్యూటిఫుల్ అమ్మాయిని పెళ్లి చేసుకున్నానని దయానంద్ ఎన్నిసార్లు రిగ్రేట్ ఫీల్ అయ్యాడో లెక్కలేదు.

ఆ బాధలో వున్న దేవానంద్ లైఫ్‌లోకి ఇప్పుడు విక్రుతి ఎంటర్ అవడంతో ఆయన మదిలో చెప్పలేని ఉల్లాసం, ఉత్సాహం చోటు చేసుకున్నాయి

అందమైన అమ్మాయిని పెళ్లి చేసుకుని... లైఫ్‌ని ఎంజాయ్ చేయాలన్న కోరిక ఈ జన్మలో నెరవేరకుండా పోతుందేమోనని చింతలో ఇన్నాళ్ళూ వున్నాడు... కానీ ఇప్పుడు విక్రుతి రూపంలో ఈ మహత్తర అవకాశం భళ్ళున వచ్చి పడింది.


లక్షల లక్షలు సంపాదిస్తున్న సాఫ్ట్‌వేర్ అబ్బాయిలకే అమ్మాయిల సార్టేజీతో పెళ్ళిళ్ళు కాక బ్రహ్మచారుల్లా బతికేస్తున్నారు... ఈ తరుణంలో షష్టి పూర్తికి అతి సమీపంలో వున్న తనకి పాతికేళ్ళు కూడా లేని బ్యూటిఫుల్ అండ్ స్లిమ్‌గర్ల్ విక్రుతి... తనని పెళ్లి చేసుకోడానికి సుముఖం వ్యక్తం చేయడం తన పూర్వజన్మ సుకృతంలా భావించాడు దేవానంద్.

ఇకపోతే తన డాటర్ విభిన్నకు పెళ్లి చేయక ముందే తను విక్రుతి పెళ్లి చేసుకుంటే సభ్య సమాజం గగ్గోలు పెడుతుంది. పైపెచ్చు తన కూతురు తనని అసహ్యంచుకునే అవకాశం లేకపోలేదు... ఈ విషయం పక్కన పెడితే రేపు విక్రుతిని పెళ్లి చేసుకున్నాక కూతురి వయసున్న అమ్మాయిని తను పెళ్లి చేసుకున్నాడని తెలిస్తే విభిన్నని పెళ్లి చేసుకోడానికి పరువు ప్రతిష్ట లున్న ఏ ఫ్యామిలీ వాళ్ళు ఎవరూ ముందుకు రారాగాకరారు. అందుకని విభిన్నకు తొందరగా పెళ్లి చేసేయాలని ముమ్మరంగా ప్రయత్నాలు చేయసాగేడు.

కానీ... విభిన్న ఓ ట్విస్ట్ ఇచ్చింది. తనకి పెళ్లి మీద ఇంట్రెస్ట్ లేదనీ... జీవితాంతం షాదీ చేసుకోకుండా అవివాహితగానే ఉండాలని నిర్ణయించుకున్నట్టు ప్రకటించింది.

ఈ మాటతో దేవానంద్ కుదేలైపోయాడు.

దేవానంద్ ఎన్నో విధాలా చెప్పి చూశాడు... అయినా విభిన్న... 'సారీ డాడీ! నో మ్యారేజ్.'




అని ఖండితంగా చెప్పేసింది.

సినిమాలు విరివిగా చూసే దేవానంద్ ఓ మాస్టర్ ప్లాన్ ఆలోచించి దానిని ఆచరణలో పెట్టాడు.

తన కూతురు విభిన్న ఎలాగైనా ప్రేమించి పెళ్లి చేసుకోమని... తనే డబ్బులు ఇచ్చి ఓ కుర్రాడ్ని ఎసైన్ చేశాడు. కానీ అది వర్కవుట్ కాలేదని కొన్నాళ్ళ తర్వాత ఆ కుర్రాడు తన వల్ల కావడం లేదని విరమించుకున్నాడు.

ఆ దరిమిలా ఇంకో ఇద్దరి కుర్రాళ్ళని కూడా బరిలోకి దింపాడు దయానంద్... విభిన్నని ప్రేమించి లైన్లో పెట్టడం ఆ ఇద్దరి వల్ల కూడా కాలేదు.

దాంతో దేవానంద్‌కు ఏం చేయాలో అర్థం కాక సతమతం అయిపోయాడు.

వికృతి తొందరగా పెళ్లి చేసుకుందామని దేవానంద్‌ని రోజూ సతాయించడంతో కూడిన మోటివేట్ చేస్తోంది. లేకపోతే తన పేరెంట్స్ తనని ఎవరికైనా బలవంతంగానైనా ఇచ్చి పెళ్లి చేస్తారని వీలున్నపుడల్లా హెచ్చరిస్తోంది.

వికృతి రెండు రోజుల్లో ఏ విషయం చెప్పాలని దేవానంద్‌కు అల్టిమేటం జారీ చేసింది.

విభిన్నకు ఈ విషయం ఎలా చెప్పాలో తెలియక సందిగ్దంలో పడిపోయాడు దేవానంద్.

చెబితే విభిన్న ఏమనుకుంటుందో అని టెన్షన్! చెప్పకుండా నాన్చితే వికృతి చేజారి పోతుందే మోనన్న భయం!!... ఈ రెంటి నడుమ దేవానంద్ భావోద్వేగం కకావికలం అయిపోయింది.

ఇన్ ద మీన్ టైం... వికృతి ఇచ్చిన రెండు రోజుల గడువు గడిచి పోయింది.

ధీరజ్ అనే అబ్బాయిని వికృతి పెళ్లి చేసుకో బోతుందని తెల్సి దేవానంద్ తన శక్తి మించి బాధ పడ్డాడు. లిక్కర్ వాసన కూడా పడని దేవానంద్ లిమిటేషన్ లేకుండా తాగడం మొదలు పెట్టాడు.

వికృతి పెళ్లి చేసుకోబోయే రోజు రానే వచ్చింది.

బాధాతప్త హృదయంతో వికృతి పెళ్లి జరుగుతున్న... కళ్యాణ మండపంకు దేవానంద్ వెళ్ళాడు. వికృతికి కనపడకుండా చాటుగా వుండి పెళ్లితంతు చూడసాగేడు... బహుళ అందగత్తె అయిన వికృతి ని స్వంతం చేసుకో బోతున్న... ధీరజ్ అదృష్టానికి అలవి కాని అసూయ పడ్డాడు దేవానంద్.

దేవానంద్ ఇన్నాళ్ళూ తన స్వంతం అనుకున్న వికృతి ఇప్పుడు వేరే వాడికి భార్య అవబోతున్నందుకు అక్కడే వున్న బాత్‌రూమ్ లోకి వెళ్లి సైలెంట్ గా కుమిలి కుమిలి ఏడ్చేశాడు.

ఇంతలో గట్టి మేళం వినిపించిది.

వికృతి మెళ్ళో ధీరజ్ తాళి కట్టడం చూడం ఇష్టంలేక పరుగులాంటి నడకతో ఆ కళ్యాణ మండపంలోంచి నిష్క్రమించాడు.

దేవానంద్ మానసిక పరిస్థితిని గమనించిన విభిన్న– "డాడీ! ఓ కూతురుగా నేను నీ బాధ నేను అర్థం చేసుకున్నాను... నేను పెళ్లి చేసుకోలేదని చింతతో నువ్వు మానసికంగా ఎంత వ్యధ చెందుతున్నావో... నేను అండర్‌స్టాండ్ చేసుకోగలను. ఈ సందర్భంగా నీకో విషయం చెప్పాలి డాడీ! ఏడుకొండలు అనే అబ్బాయి నన్ను ప్రేమిస్తున్నాడట. నీకోసమైన వాడిని నేను పెళ్లి చేసుకుందామనుకుంటున్నాను... ఇక తాగుడు బంద్ చేసి... హ్యాపీగా వుండు." అని అంది.

"ఈ డైలాగేదో నాలుగు రోజుల క్రితం చెప్పి



చావచ్చు కదే దేభ్యం మొహం దానా...” అని అనబోయి తనని తాను తమాయించుకుని ఆగి పోయాడు దేవానంద్.

ఇంతలో ఏడుకొండలు నుండి ఫోన్‌కాల్ వచ్చేసరికి... మాట్లాడుతూ అక్కడి నుండి వెళ్ళి పోయింది విభిన్న.

అనుక్షణం వికృతి గుర్తుకు రావడంతో దేవానంద్‌కు వేళకు తినడం టైంకు నిద్ర పోవడం చేయలేకపోతున్నాడు... వికృతి లేని జీవితం వ్యర్థం అని భావించి ఆత్మహత్య చేసుకుందామనుకున్నాడు. కానీ 'పిరికి వాడి చర్య' అంటారని మానేశాడు.

వికృతికి పెళ్లి అయ్యాక తన భర్త వాళ్ళ ఊరికి ఇక్కడి నుండి ట్రాన్స్‌ఫర్ మీద వెళ్ళి పోయింది.

ఆఫీస్‌లో వికృతి కూర్చునే ప్లేస్ చూస్తే దేవానంద్‌కు ఆవేదన, ఆక్రోశం, దుఃఖం తన్నుకొస్తున్నాయి... దాంతో ఆఫీస్‌కు ఎక్కువగా డుమ్మా కొట్టి ఇంట్లో తాగి బజ్జునేవాడు.

వికృతి తనకి దక్కకుండా పోవడానికి పరోక్షంగా విభిన్నే కారణమని చీటికిమాటికి ఆమె మీద చిరాకు పడుతున్నాడు.

అసలు సంగతి తెలీని విభిన్న... “నేను పెళ్లి చేసుకుంటానని అన్నా కదా డాడీ... ఇంకా ఎందుకు నా మీద చిరాకు పడుతున్నావ్?” అని అమాయకంగా అనేది.

✦✦✦





ఇలా వుండగా ఒకరోజు టీవీలో బ్రేకింగ్ న్యూస్ వస్తోంది. అందులో వికృతి పేరు వినిపించి బెడ్‌రూమ్‌లో వున్న దేవానంద్ తాగిన మత్తులో తూలుతూ పరుగున వచ్చాడు.



ఆ న్యూస్‌లో వున్న సారాంశం ఏంటంటే... వికృతి జాతకరీత్యా తన పెళ్లి అయిన నెల రోజుల్లో భర్త చనిపోయి,ఆ తర్వాత మళ్ళీ పెళ్లి చేసుకునే వ్యక్తి వల్ల ఆమె భవిష్యత్తు మహత్తరంగా వుంటుందని ఓ జ్యోతిష్కుడు చెప్పాడట.

వికృతికి... సూరజ్ అనే బాయ్‌ఫ్రెండ్ వున్నాడు. వాడ్ని ముందు పెళ్లి చేసుకోకుండా ధీరజ్ అనే బకరాగాడిని పెళ్లి చేసుకుని... ఇప్పుడు చంపేసింది. ధీరజ్ డెడ్‌బాడీని పరుపులో చుట్టుకుని ఊరవతల పడేయాలని స్కూటీలో వికృతి తీసుకెళ్తుంటే పోలీసులకు అనుమానం వచ్చి... పట్టుకుని అరెస్ట్ చేశారట.





టీవీలో ఈ న్యూస్ చూసిన దేవానంద్‌కు భయంతో ఒళ్ళంతా చెమటలు పట్టాయి... గొంతు తడారిపోయింది... కళ్ళు బైర్లు కమ్మీ నేల మీద కుప్ప కూలిపోయాడు.

ఇది చూసిన విభిన్న కిచెన్‌లో నుండి పరుగెత్తుకొచ్చి దేవానంద్‌ని లేవనెత్తుతూ...

“ఏంటీ డాడీ! నేను పెళ్లి చేసుకుంటానన్నా కదా!... ఇంకా ఎందుకు ఒళ్ళు పై తెలీకుండా తాగుతున్నావ్?” అని అమాయకంగా అంది.

ఇప్పుడు విభిన్న మీద దేవానంద్‌కు కోపం రాలేదు.

తన వల్లే ఈ రోజు తను బతికి బట్టకట్టాడు, అందుకోసం ఆమెకి మనసులోనే కృతజ్ఞతలు చెప్పుకున్నాడు.



# స్మైల్ స్టార్స్

గౌతమ్

మన తెలుగు కార్టూనిస్టుల వైభవాన్ని పరిచయం చేస్తున్న శీర్షిక!

## సెల్ఫీ

24

సహ కార్టూనిస్ట్ మిత్రులకు...హాస్యానందం పత్రిక 'దేవుళ్ళ'కు నా నమస్కారాలు. నా పేరు అప్పరావు. 'గౌతమ్' అనే కలం పేరుతో కార్టూన్లు వేస్తుంటాను. Defence Accounts department లో సీనియర్ అక్కౌంట్స్ ఆఫీసర్‌గా ఇటీవల ఉద్యోగం నుంచి రిటైర్ అయ్యాను.


చిన్నతనం నుంచీ బొమ్మలేయడం నాకు హాబీ. అయితే, అప్పుడు కార్టూన్లు అంటే ఏమిటో తెలియదు. 1980 ప్రాంతంలో ఆంధ్రజ్యోతి, ఆంధ్రభూమి వారపత్రికల్లో 'కార్టూన్లు గీయడం ఎలా?' అనే అంశం మీద ప్రముఖ కార్టూనిస్టులు టీవీ, బీవీ.సత్యమూర్తిగార్ల వ్యాసాలు చదివి, కార్టూన్లు గీయడానికి శ్రీకారం చుట్టాను. నా తొలి కార్టూన్ 1984లో 'జాబిల్లి' అనే బాలల మాసపత్రికలో ప్రచురితమయి, 'గీత' కార్మికునిగా నేను రూపుదిద్దుకున్నాను.


అలా మొదలైన నా కార్టూన్ల 'గీత' పరిశ్రమ 1990 వరకు కొనసాగింది.

ఈ కార్టూన్ల ప్రయాణంలో, సహకార గాత్రంలా నా మిత్రుడు బొబ్బిలి శ్రీనివాసరావు జోడయ్యాడు. ఇటీవలే నా రెండోవ inkings మొదలు పెట్టాను... డిజిటల్‌గా గీయడం ద్వారా.

హాస్యానందం పాఠకులకు నన్ను పరిచయం చేసుకునే మహద్భాగ్యాన్ని కలుగుజేసిన హాస్యానందం సంపాదకులు, కార్టూనిస్టుల ఆత్మబంధువు రాము గారికి నా కృతజ్ఞతలు.


పై పరిచయ వాక్యాలు పూర్తిగా నా సొంతం, దేనికి కాపీ కాదు. (అలవాటు కొద్దీ ఈ హామీ పత్రం)





















నీ తొండాన్ని మోస్కోడానికే
బద్ధకమే – హూం!



ఆత్రుత దేనికి?–
ఆ బస్సు ఏదో
వస్తుంది లేవయ్యా



కంప్లయింట్
బాక్స్


గాంధీ బార్.
హోం డెలివరీ మా ప్రత్యేకత


ఎంతకీ తెగట్లేదని ఆ ఘలంగా
నువ్వు వండేసింది వంకాయ కాదు!
నానిగాడి బొంగరం!


నిజంగా నాకు కరాటే రాదే!
రోమియోల బాధ తప్పించుకోడానికే!


చవితి చంద్రుణ్ణి చూడాల్సి వస్తుందనే
భయం లేదు బాబ్రావ్!!


అట్టే, ఏం లేదండి!
దిష్టి తీస్తున్నాను



# వివిధ సంస్కృతులలో హాస్యం... ప్రాముఖ్యత



ఏ.దయాకర్
Cartoonist & Animator

**నవ్వడం ఒక భోగం, నవ్వించడం ఒక యోగం, నవ్వలేకపోవడం ఒక రోగం అని పెద్దలు ఊరికే అనలేదు. అసలు మనుషులం అందరం ఒకేలా నవ్వుతాం కానీ, 'ఎందుకు నవ్వుతాం? దేనికి నవ్వుతాం?' అనేది మన జీవన విధానం మీద ఆధారపడి ఉంటుంది. హాస్యం అనేది ప్రపంచంలోని ఒకో సమాజంలో ఒకోలా కనిపించే ఒక విశిష్టమైన మానవ లక్షణం. అయితే ప్రజలు నవ్వే విధానం, జోకులను అర్థం చేసుకునే తీరు, హాస్యాన్ని ఆస్వాదించే పద్ధతి సంస్కృతి, సంస్కృతికి భిన్నంగా ఉంటుంది.**

చైనాలో కొత్త సంవత్సరం సమయంలో ఒకరి కొకరు చెప్పుకునే జోకులు ఎక్కువగా భాషా చమత్కారంతో కూడి ఉంటాయి.

ఉదాహరణకు, 'చేప (Yu)మరియు 'అదనపు సంపద' (Yu) అనే పదాల ఉచ్చారణ ఒకేలా ఉంటుంది. దీనిని బేస్ చేసుకుని పండించే హాస్యం చైనీయులకు ఎంతో ఇష్టం.

స్టీఫెన్ చౌ (Stephen Chow) దర్శకత్వం వహించిన 'కుంగ్ ఫూ హస్టిల్' లేదా 'షావోలిన్ సాకర్' వంటి సినిమాలు చైనీస్ సంప్రదాయ మార్షల్ ఆర్ట్స్, ఆధునిక హాస్యాన్ని కలిపి చూపించిన అద్భుత దృశ్యకావ్యాలు.


**భారతీయ సంస్కృతిలో హాస్యం**

మన దేశం భాషలు, మతాలు, సంప్రదాయాల పరంగా ఎంతో వైవిధ్యభరితమైన దేశం. అందువల్ల భారతీయ హాస్యం కూడా అనేక రూపాల్లో కనిపిస్తుంది. భారతదేశంలో హాస్యం అనేది కేవలం వినోదం మాత్రమే కాదు; అది వేదాల కాలం నాటి పురాణాల నుండి, రాజుల ఆస్థానాల మీదుగా సాగి నేటి డిజిటల్ మీమ్స్(Memes) వరకు విస్తరించిన హాస్య ప్రవాహం అందరినీ ఇప్పటికీ అలరిస్తున్నాయి.

భారతీయ సాంప్రదాయ సాహిత్యంలో హాస్యాన్ని తొమ్మిది రసాలలో ఒకటిగా 'హాస్యరసం' అని పిలిచారు. మన సంస్కృతిలో హాస్యం ఎలా పరిణామం చెందిందో, వివిధ రూపాలలో ఎలా వ్యక్తమవుతుందో చూద్దాం !

**పురాణాలు మరియు చారిత్రక హాస్యం**

భారతదేశంలో హాస్యానికి పునాది మన పురాణాలు మరియు రాజ దర్బారుల నుండే పుట్టింది



అని చెప్పవచ్చు. దేవుళ్లు, మునులు మరియు రాజాస్థాన విదూషకుల ద్వారా హాస్యాన్ని, బుద్ధి కుశలతను జోడించి సమాజానికి హితబోధ చేసేవారు. వీటివల్ల సమయస్ఫూర్తి, బుద్ధిబలం, రాజుల అహాన్ని దెబ్బతీయకుండా హాస్యంతో నిజాలు చెప్పడం జరిగేవి.

శ్రీకృష్ణదేవరాయల ఆస్థాన కవి తెనాలి రామలింగడు తన చమత్కారంతో, హాస్యంతో రాజు గారి అపార్థాలను తొలగిస్తూ, క్లిష్ట సమస్యలను పరిష్కరించేవాడు.

మొఘల్ చక్రవర్తి అక్బర్ ఆస్థానంలో బీర్బల్ తన చాకచక్యం మరియు హాస్యంతో అక్బర్ వేసే వింత ప్రశ్నలకు అద్భుతమైన జవాబులు ఇచ్చి నవ్వించేవాడు.

పురాణాలలో కలహభోజనుడిగా పేరు పొందిన నారద మహర్షి సృష్టించే చిన్న చిన్న కలహాల వెనుక... లోకకల్యాణంతో కూడిన చక్కటి హాస్యం దాగి ఉంటుంది.

**జానపద మరియు వీధి నాటకాలు**

భారతీయ గ్రామీణ సంస్కృతిలో హాస్యం ప్రజా బాహుళ్యానికి చేరువ కావడానికి జానపద కళలు ఎంతో తోడ్పడ్డాయి.



**వీధినాటకాలు,తోలుబొమ్మలాటలు:** ఇందులో 'కేతుగాడు', 'బంగారక్క' వంటి హాస్య పాత్రలు ఉంటూ, కథా గమనాన్ని నవ్విస్తూ ముందుకు నడిపిస్తాయి.

**బుర్రకథ,హరికథ:** భక్తి, వీర రసాలతో కూడిన కథలు చెబుతున్నప్పుడు కూడా మధ్య మధ్యలో ప్రేక్షకులకు బోర్ కొట్టకుండా 'హాస్యగాడు' అనే పాత్రతో సమకాలీన రాజకీయాలపై, భార్యాభర్తల గొడవలపై జోకులు వేయిస్తారు.

భారతీయ సినిమా పరిశ్రమల్లో, ముఖ్యంగా తెలుగు చిత్రసీమలో హాస్యానికి అగ్ర



తాంబూలం ఇచ్చారు.

భాషా చమత్కారాలు, వ్యంగ్యం, అనుకరణ ద్వారా ఇక్కడి హాస్యం జనాల్లోకి బలంగా చొచ్చుకుపోయింది.

తెలుగు పాత సినిమాల్లో హాస్యం కథల్లో అంతర్లీనంగా ఉండి ప్రేక్షకులను నవ్వించేవి. 'మాయబజార్, మిస్సమ్మ, గుండమ్మ కథ' లాంటి సినిమాలు వీటికి ఉదాహరణలు. మధ్యతరగతి జీవితాలలోని లోపాలను సున్నితమైన హాస్యంతో చూపించాయి.

తరువాత కాలంలో హాస్యం కోసం ప్రత్యేకంగా సన్నివేశాలు సృష్టించడం జరిగాయి.



జంధ్యాల దర్శకత్వంలో వచ్చిన 'అహ నా పెళ్ళంట!' చిత్రం ఎంతోమంది నటులని హాస్య నటులుగా స్థిరపరిచింది.

తెలుగులో ఉన్న హాస్య నటులు ప్రపంచ ఏ చిత్ర పరిశ్రమలో లేరు. కాబట్టి మనం హాస్యానికి ఇచ్చే ప్రాధాన్యం రూఢీ అవుతుంది.

తెలుగువారి దైనందిన సంభాషణల్లో సామెతలు, చమత్కారాలు జోడించి హాస్యాన్ని పండించడం వీరి ప్రత్యేకత.

హిందీలో కపిల్ శర్మ షో ఆధునిక భారతీయ టెలివిజన్‌లో మధ్యతరగతి కుటుంబాల జీవనశైలిని, బంధువుల ప్రవర్తనను హేళన చేస్తూ సాగే అతిపెద్ద హాస్య కార్యక్రమం.

ప్రస్తుత స్మార్ట్ ఫోన్ యుగంలో భారతీయ హాస్యం కొత్త రూపాన్ని సంతరించుకుంది. యువత తమ దైనందిన సమస్యలను హాస్యం రూపంలో పంచుకుంటున్నారు.

జాకీర్‌ఖాన్ వంటి హాస్య నటులు భారత దేశంలోని 'సగటు అబ్బాయి' మానసిక స్థితిని, దేశీయ కుటుంబాల పద్ధతులను స్టాండప్ కామెడీలో వివరిస్తూ ఆకట్టుకుంటున్నారు.

భారతీయ సంస్కృతిలో హాస్యం అనేది కేవలం సమయాన్ని గడపడానికి కాదు, అది కష్టాలను మర్చిపోయేలా చేసే ఒక అమృతం. ఎంత పెద్ద కష్టాన్నయినా... మనస్ఫూర్తిగా నవ్విస్తూ తేలిక చేయడం భారతీయుల ప్రత్యేకత. సంప్రదాయాన్ని గౌరవిస్తూనే, ఆధునికతను జోడిస్తూ, సమాజంలోని లోపాలను సున్నితంగా ఎత్తిచూపే అద్భుతమైన శైలి భారతీయ హాస్యానిది!

పాశ్చాత్య దేశాల ముక్కుసూటితనం, తూర్పు ఆసియా దేశాల సామాజిక మర్యాదలు, భారతదేశపు భావోద్వేగ హాస్య శైలులను చూశాం.



అయితే ఈజిప్ట్, ఇరాక్, ఇరాన్, సిరియా, జోర్డాన్, లెబనాన్, సౌదీ అరేబియా, టర్కీ, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మొదలైనవి సంస్కృతిలో హాస్యం చాలా ప్రత్యేకమైనది. ఇక్కడి కఠినమైన భౌగోళిక పరిస్థితులు, రాజకీయ ఒడిదుడుకులు, మరియు బలమైన మతపరమైన, సామాజిక కట్టుబాట్ల మధ్య హాస్యం ఒక 'ఆశాకిరణంలా' మరియు 'రక్షణ కవచంలా' రూపాంతరం చెందింది.

అరబ్ సంస్కృతిలో హాస్యాన్ని 'నుక్తా' అని పిలుస్తారు. **అక్కడ హాస్యం ఎలా వ్యక్తమవుతుందో వచ్చే సంచికలో చూద్దాం!**

# Reverse Gear
# వెనక్కి వెళ్ళే కథలు



గంగాధర్ వడ్లమన్నాటి-
9908445969

## ఆ ఇల్లే కొంటా...

“మీరు చేసే పనులకు నాకు బుర్ర వాచిపోయి... ఎప్పుడో నాకు మెదడు వాపు వ్యాధి వచ్చేసేట్టుంది. అసలు నాకు తెలియక అడుగు తానూ... మీకు మతి గాని పోయిందా ఏవిటి? ఇవాళ ఇల్లు కొనడానికి గాను అడ్వాన్స్ ఇచ్చేసి ఇల్లు ఖాయం చేసుకుని, బాండ్ మీద అన్నీ రాయించుకుందాం అని నన్ను హడావుడి చేసి, బర బరా నన్నిక్కడికి గొర్రెపోతులా ఈడ్చుకొచ్చారు... సరే నేను కూడా మురిసిపోయి... ఈ ఇల్లు కొనేస్తున్నాం అని అందరికీ టముకేసి మరీ చెప్పేశాను. ఈ ఇంటి ఫోటోని నా వాట్సాప్ స్టేటస్లో కూడా పెట్టేసాను. తీరా మీరు నన్ను ఇక్కడికి తీసుకొచ్చాక... మొత్తం తలక్రిందులయిపోయింది. ఆ ఓనర్‌తో నేను ఇల్లు కొనడం లేదూ... మరోలా అనుకోవద్దూ! సారీ అని చెప్పి ఇలా నన్ను వెనక్కి తీసుకువచ్చేసారు.

అసలు మీరు ఇల్లు కొనడానికి తీసుకొచ్చి ఇలా వెనక్కి ఎందుకు వచ్చేసారు అనేది అర్థం కావట్లేదు. మీకు ఇల్లు కొనే ఉద్దేశం లేనపుడు, నన్ను అన్ని సార్లు ఎందుకు తీసుకొచ్చినట్టు, ఎందుకు ఇన్నిసార్లు ఈ ఇంటికి తిప్పినట్టు?” నెత్తిని అరచేత్తో కొట్టుకుంటూ కాస్త అసహనంగా అడిగింది.

మధు బుర్రగోక్కుంటూ... “ఊరికే అలా వస పిట్టలా వాగకు! నేను ఒక మాటన్నానంటే ఆ మాట నిలబెట్టుకుంటాను. కాకపోతే కాస్త అటూ ఇటుగా నిలబెట్టుకుంటాను. కనుక నే చెప్పొచ్చేదేవిటంటే, నేను నీకిచ్చిన మాట ప్రకారం ఇల్లు కొంటాను, కానీ ఈ ఇల్లు కాదు... దీనికంటే కొంచెం ముందుకి వెళితే మా మాస్టర్‌గారి ఇల్లు ఉంది చూశావా! ఆ ఇల్లు కొనాలని గట్టిగా నిర్ణయించుకున్నాను. పాపం, అతను ఇల్లు అమ్ముతున్నాడని తెలిసినప్పటినుండీ నా కడుపులో ఏదో బాధ!...”

ఇంకేదో అనేంతలో... లలిత “అబ్బా!” అని తల కొట్టుకుని... “కడుపులో బాధ అంటే అసహ్యంగా ఉంది! మనసులో బాధ అనండి.” చెప్పింది.

“సరే అలాగే కానీ... మనసులో బాధ అందుకే... ఓ పది లక్షలు ఎక్కువైనా అతని ఇల్లే కొందామని డిసైడయ్యాను. రెండు ఇళ్ళూ ఒకటే, అది కూడా నూటయాభై గజాలే. అది కూడా సెల్లార్ పైన ఒక ఫ్లోర్ ఉంది!” చెప్పాడు చిన్నగా నవ్వుతూ.

“మీకు మతి పోయినట్టుంది. ఈ ఇంటికీ ఆ ఇంటికీ, హీరో ప్రభాస్‌కీ, మన పక్కింటి ప్రభాకర్రావుకీ ఉన్నంత తేడా ఉంది... ఈ ఇల్లు కట్టి ఐదు సంవత్సరాలు అవుతుంది... అంటే ఇది కొత్త ఇల్లు! అందుకే చూడ్డానికి కత్తిలా ఉంది. ఇక ఆ ఇల్లు కట్టి పదిహేను సంవత్సరాల దాకా అయింది. అంటే అది కాస్త పాత ఇల్లు. అందుకే చూడ్డానికి రోతగా ఉంది. పైగా ఇది చూడడానికి ఎంతో బాగుంది! మోడరన్‌గా టైల్స్, మార్బుల్ వర్క్ చేశారు. అన్నీ లేటెస్ట్ ట్రెండ్‌కి తగ్గట్టు వేయించారు. ఆ ఇంట్లో ఏముందండి? పెచ్చులూడిపోయిన గోడలూ, మచ్చలు పడి పోయిన పెయింటింగూనూ. ఇదివరలో అది చూసి వద్దు అనుకున్నాం కదా! వద్దనుకుని ఇక్కడికి వచ్చాం. పైగా ఇతనితో అన్నీ ఖాయ పరుచు కొని, మధ్యవర్తులతో కూడా ఓకే అనుకుని ఇవాళ అందరిని పిలుచుకుని ఖాయం చేసుకుందాం అనుకుంటే, మీరు ఇలా సారీ చెప్పి వెనక్కి వచ్చేసారు. నాకేం అర్థం కావట్లేదు. ఆ మాష్టారి ఇల్లు ఇక్కడికి రెండు






సందులు దూరం కూడా! పైగా పది లక్షలు ఎక్కువ పెట్టి కొనడం ఎందుకో నాకు బుర్ర ఎన్నిసార్లు గొక్కున్నా అర్థం కావట్లేదు." మరో సారి బుర్ర గోక్కుంటూ అంది

"ఇందులో అర్థం కాకపోవడానికి ఏముంది! అతను నాకు ట్యూషన్ చెప్పిన మాస్టర్, షార్ట్ కట్‌లో కోటీశ్వరడవుదావనే అత్యాశతో బెట్టింగ్ యాప్‌లో డబ్బులు పెట్టి నష్టపోయాడట. అందుకనే వేరే ఆప్షన్ లేక ఇల్లు అమ్మేస్తున్నాడట. పైగా అతను అమ్మినా కూడా కటాకటిగా సరిపోతాయట. ఆయనకి సాయం చేసినట్టుగా ఉంటుందని ఇలా! ఇతని ఇల్లు మనం కాక పోతే, వేరే వాళ్ళు వరస కట్టి మరీ కొనుక్కుంటారు. అతనికి వచ్చే నష్టమేమీ లేదు. అందుకనే, నేను మా మాస్టారి ఇల్లు కొనడానికి నిర్ణయించుకున్నాను. పైగా నువ్వే అన్నావుగా... అది పాత ఇల్లు అంత మోడరన్‌గా లేదని. కనుక ఆ ఇల్లు కొనడానికి ఎవరూ ముందుకు రారు. అయితే మనం ఇంటిని కొని, పెయింట్స్ వేయించుకుని, కొంచెం రీమోడల్ చేసుకుంటే చాలా బాగుంటుంది... వాస్తు కూడా చాలా బాగుంటుంది!" చెప్పాడు.

"మీరు అఘోరించండి! మీరు చెప్పినవి నేను బుర్రకెక్కుంచుకోవడమే కానీ... నేను చెప్పినవి మీరు ఎప్పుడైనా చెవికెక్కుంచుకున్నారా! కనుక, మీ ఇష్టం వచ్చినట్టు మీరు లోకోద్ధారణ చేసుకోండి!" కోపంతో ఊగిపోతూ అంది.

"లోక ఉద్దరణ కాదు, గురు ఉద్ధరణ!... ఆయన దగ్గరే నేనూ చదువుకున్నాను. ఆయన్ని అందరూ తులసివనంలో గంజాయి మొక్కనే వారు. ఆయన రూటే సెపరేటు. కొందరాయన్ని షార్ట్‌కట్ మాస్టర్ అనేవారు. కానీ నాలాంటి మొద్దు స్టూడెంట్స్‌ని చాలామందిని పెద్ద పరీక్షలు పాస్ చేసిన ఘనుడాయన. ఆయనే లేకపోతే నేను ఎప్పుడో చదువు వదిలేసేవాడిని తెలుసా! ఆయన దగ్గర చదువుకున్నాను కాబట్టే ఇలా ఈరోజు నిలబడగలిగాను. అలాంటిది, ఆయన జీవితం పెట్టిన పరీక్షలో ఫెయిల్ అవుతుంటే నేను చూస్తూ ఎలా ఉండగలను?... కనీసం నాకు తగిన సాయం నేను చేయొద్దు. అందుకనే ఈ నిర్ణయం. ఇంకేం మాట్లాడకుండా ఎడాపెడా నన్ను వాయించకుండా కాస్త నన్ను నిదానంగా ఉండనీ!" అన్నాడు.

"అంత ప్రత్యేకత ఏంటి టీచింగ్‌లో?"

"ఒట్టి టీచింగ్ కాదు! టీచింగ్‌తో పాటు చీటింగ్ కూడా మాకు నేర్పేవారు." అని చెబుతుండగానే అర్థం కానట్టు మొహం పెట్టి బుర్ర గోక్కోవడం మొదలుపెట్టింది లలిత.

"వివరంగా చెబుతా కానీ, బుర్ర గోక్కోవడం ఆపేయ్!" అని ఓ క్షణం ఆగి... "చెబితే బావుండదు, కానీ చెబుతాను. నాలాంటి పరమమొద్దు స్టూడెంట్స్‌కి చదువుతో పాటు స్లిప్పులు ఎలా పెట్టాలో నేర్పాడు. పక్కోడి పేపర్‌లోంచి పక్కాగా కాపీ కొట్టడం ఎలాగో, పకోడీ తిన్నంత సులువుగా నేర్పాడు. ఇన్విజిలేటర్ కన్నుగప్పి ఆన్సర్ రాసిన పేపర్ ఎలా మార్చుకోవాలో నేర్పాడు. దాంతో నాలాంటి మొద్దులందరం టెన్త్, ఇంటర్, డిగ్రీ లాంటి పరీక్షలు పాసయి మిగతా వారిని ఆశ్చర్యపరిచాం. తర్వాత ఆయన్ని చాలా మంది నిలదీయడంతో ట్యూషన్ సెంటర్ మూసేసాడు పాపం!" చెప్పాడు.

ఆ మాటలు విన్న లలిత, బరబరా బుర్ర గోక్కుని– "సరిపోయింది, మీరు చెప్పిన దానికి ఎలా రియాక్ట్ అవ్వాలో అర్థం కావడం లేదు. మొత్తానికి షార్ట్ కట్స్ అనేవి లాటరీ లాంటిది. అన్ని వేళలా కలిసిరాదని ఇకనైనా ఆయన తెలుసుకుంటే మంచిది!" నిష్ఠూరంగా అని ఆ ఇంటి వైపు నడిచింది.





# వన్ ప్లస్ వన్

కూచిమంచి నాగేంద్ర
91821 27880.

**చుట్టూ బంగ్లాల మధ్య ఓ చిన్న పెంకుటిల్లు. పాకుడు కట్టిన ప్రహరీ గోడ మాసిపోయి ఉన్నా, లోపల పెరిగిన పూల మొక్కలు, వాటి నుంచి వస్తున్న పరిమళాలతో ఎంతో ఆహ్లాదంగా ఉంది.**

**వెనుక వైపు ఏపుగా పెరిగిన మామిడి చెట్టు, ఆ ఇంటి వయసుని తెలుపుతోందా అన్నట్టుగా పైకప్పు దాటి కనపడుతోంది. ముందున్న వరండాలో కూర్చున్న విశ్వం ఎర్రని సిల్క్ పంచెతో, చేతిలో విష్ణుసహస్రనామం పుస్తకం చదువుకుంటున్నాడు.**

తను చేస్తున్నది గవర్నమెంట్ ఆఫీస్‌లో చిన్న ఉద్యోగమే అయినా, పొందికగా ఉంటాడు. తన తండ్రి ఇచ్చిన ఆ పెంకుటిల్లు ఆయన కోరిక మేరకు అలాగే ఉంచాడు. చాలా మంది బిల్డర్స్ డెవలప్‌మెంట్ కోసం అడిగినా 'నో' చెప్పాడు. కనీసం నాన్న ఉన్నంత వరకైనా అది అలాగే ఉంచాలని అతని ఆశ.

విశ్వం తండ్రి పరమేశ్వర శాస్త్రి కూడా రెవిన్యూలో పనిచేసి రిటైర్ అయ్యారు. ప్రస్తుతం ఆయన వయస్సు డెబ్బై రెండు. పెన్షన్ వస్తుంది.

"ఏమండీ..." గట్టిగా మాట్లాడుతూ వస్తున్న కాంతం వంక చూస్తూ, నోటిమీద వేలు పెట్టి 'ఉష్...' అన్నట్టుగా సైగ చేశాడు విశ్వం.

చదువుతున్న విష్ణు సహస్రనామం చివరికి వచ్చిందని గ్రహించిన కాంతం, అది పూర్తి అవగానే...

"మళ్ళీ మరిచిపోతాను. ఎస్.ఎం.ఆర్. షాపింగ్ మాల్‌లో చీరలు 'వన్ ప్లస్ వన్' ఆఫర్ ఉందట. మీరు ఆఫీస్‌కి వెళ్లే ముందు నాకు డబ్బులు ఇచ్చి వెళ్ళండి. లేదంటే అక్కడ చీరలు అయిపోతాయి" అంది. ఇది కాంతానికి అలవాటే.

ఏ ఆఫర్ వచ్చినా వదిలిపెట్టదు, ఆ వస్తువు అవసరం ఉన్నా లేకున్నా సరే. పోనీ ఒకటి కొని సరిపెట్టు కొంటుందా అనే అదీ కాదు. అలా కొన్న ఆఫర్ వస్తువులు ఇల్లంతా దొర్లుతున్నాయి. అయినా కాంతానికి తెలియడం లేదు. అసలే నెలాఖరు. ఇప్పుడు డబ్బులు అంటే ఆలోచిస్తున్నాడు విశ్వం.

చాలా తెలివైనవాడు కాబట్టే, ఇంతకాలం కాంతాన్ని ఎలాగోలా మేనేజ్ చేయగలుగుతున్నాడు. ఇప్పుడు ఎలా?

"ఆc... కాంతం... చెప్పడం మరిచాను. నా ఫ్రెండ్ సుబ్బారావు ఉన్నాడు కదా, నాలుగు రోజుల క్రితం బెంగళూరు వెళ్ళాడు. అక్కడి నుంచి తెచ్చాడట చీర! ఆఫీసులో మర్చిపోయాను. సాయంత్రం వచ్చేటప్పుడు తెస్తాను!" అన్నాడు.

"బెంగళూరు నుంచా! మీరు త్వరగా ఆఫీస్‌కి వెళ్ళి ఆ చీర తీసుకు రండి!" అంది.


✦✦✦

రాజమహేంద్రవరం సబ్-కలెక్టర్ ఆఫీస్ జనంతో కిటకిటలాడుతోంది. పైగా సోమవారం కావడంతో అర్జీలు పెట్టడానికి తండోపతండాలుగా వస్తున్నారు అర్జీ దారులు.

"సార్... నాకు ఓ అరగంట పర్మిషన్ కావాలి!" సూపరింటెండెంట్‌ని అడిగాడు విశ్వం.

"ఇప్పుడా? చూశావా జనం ఎలా ఉన్నారో? సబ్‌కలెక్టర్‌గారు కూడా ఉదయం నుంచి కదల కుండా కూర్చున్నారు. ఎప్పుడు ఎవరిని పిలుస్తారో తెలియదు. పిలవగానే వెళ్లకపోతే వాళ్ల పని అవుట్. నీకు తెలుసుగా విశ్వం!" అన్నాడు సూపరింటెండెంట్.

"సరే సార్... కాసేపయ్యాక వెళతాను. లేక పోతే లంచ్ టైంలో వెళతాలేండి." అన్నాడు.




"ఏమిటంత అర్జెంటు?...మీ వాళ్ళు ఎవరైనా హాస్పిటల్లో ఉన్నారా?" అన్నాడు కొలీగ్ ప్రసాద్.

"ఛ.. ఛ... అదేం లేదురా... చిన్న అర్జెంటు షాపింగ్ ఉంది అంతే!" అన్నాడు గానీ, ఎంత అర్జెంటుగా ఓ చీర తెచ్చి పడేస్తే గానీ తన మనసు కుదుటపడదు.

లంచ్ టైంలో ఎస్.ఎం.ఆర్. షాపింగ్‌కి వెళ్లాడు.

"సార్, ఇది కొత్త మోడల్. ఇంకా ఎవరూ కొనలేదు. రేటు కూడా తక్కువే. మీరు మాకు తెలుసు, పైగా ఎవరికో గిఫ్ట్ అంటున్నారు కనుక ఎనిమిది వందలు ఇవ్వండి!" అంటూ చీర చేతిలో పెట్టాడు సేల్స్ మాన్.

'బాగుంది, బెంగళూరు నుంచి తెచ్చింది

అంటే నమ్మేస్తుంది కాంతం' అనుకుంటూ డబ్బులు చెల్లించి ఆ చీర తీసుకుని ఆఫీస్‌కి వచ్చేశాడు. చాలా జాగ్రత్తగా ఆ చీరకున్న లేబుల్ తీసేసి మరో రంగు కవర్‌లో పెట్టి రెడీ చేశాడు.

సాయంత్రం నీరసంగా ఇంటికి వచ్చిన విశ్వానికి –"ఏమండీ! చీర తెచ్చారా?" అంటూ ఎదురెళ్లింది కాంతం.

"ఆ..." అంటూ తను తెచ్చిన చీర ప్యాకెట్ కాంతం చేతిలో పెట్టి కుర్చీలో జారబడ్డాడు.

అసలు కొత్త చీర మొహం చూడనట్టు గబగబా బయటకి తీసింది చీరని.

"అబ్బా! లైట్ కలర్..." వెంటనే అనేసింది

"బాగా చదువుకున్న వాళ్లు, డబ్బున్న వాళ్లు లైట్ కలర్ సారీసే కడతారట. బెంగళూరు బాగా డబ్బున్న సిటీ కదా! అక్కడ చీరలన్నీ ఇలా లైట్ కలర్స్‌లోనే ఉంటాయట.నీకు చాలా బావుంటుంది." అంటూ మరో మాట మాట్లాడే అవకాశం ఇవ్వకుండా పెరట్లో ఉన్న బాత్ రూమ్ వైపుకి నడిచాడు విశ్వం.

స్నానం చేసి వచ్చిన విశ్వానికి కాఫీ ఇస్తూ–

"లక్ష్మికి అదే సుబ్బారావు అన్నయ్య భార్యకి ఏ కలర్ చీర తెచ్చారో?" అంది.

ఆ మాటకి తాగుతున్న కాఫీ గొంతులోంచి ముక్కులోకి వచ్చింది విశ్వానికి.

అయినా తట్టుకుని–"అవన్నీ మనకెందుకు? నీకు చీర నచ్చింది కదా!" అన్నాడు చిరుకోపంగా.

"నచ్చింది లెండి!" అంది అయిష్టంగానే.

కానీ ఆమె మనసులో ఎన్నో ఆలోచనలు.

"హలో లక్ష్మి! మొన్న సుబ్బారావు అన్నయ్య గారు చీరలు తెచ్చారు కదా! నీది ఏ కలర్?" ఫోన్ చేసి ఆత్రుతగా అడుగుతోంది కాంతం.

"చీరలా! నాకేం చెప్పలేదే..." అంది లక్ష్మి.

"ఆయన కూడా ఆఫీసులో మరచిపోయారేమో, కనుక్కోండి. ఉంటాను!" అంటూ ఫోన్ పెట్టేసింది కాంతం.

కాసేపటికే ఆఫీసులో విశ్వం సీటు దగ్గర వాలాడు సుబ్బారావు.

"అరె! విశ్వం... ఆ చీర గోలేమిటి? మా ఆవిడ ఫోన్ చేసి చీర సాయంత్రం తీసుకు రమ్మంటోంది!" అన్నాడు.

ఈ విషయం ఆమెకు ఎలా తెలిసిందా అని ఆలోచిస్తున్న విశ్వంతో... "మీ భార్యామణి సూర్యకాంతంగారు చెప్పారట!" అన్నాడు సుబ్బారావు.

మొత్తం విషయం అర్థమైపోయింది విశ్వానికి. కాంతం కామ్‌గా ఉండదు. అనుకుంటూ... జరిగిందంతా సుబ్బారావుకి చెప్పాడు విశ్వం.


"భలేవాడివిరా! ఒక అబద్ధానికి మరొకటి తోడన్నట్టు నీ ప్రాబ్లమ్ నాకు చుట్టావు. పద, ఆ చీర ఎక్కడ కొన్నావో. నేను చీర తీసుకు వెళ్లకపోతే మీ కాంతంలా కాదు లక్ష్మి! అన్నీ సర్దేసి పుట్టింటికి వెళ్లిపోతుంది. అసలే ఏ వంక దొరుకుతుందా అని చూస్తూ ఉంటుంది..." అన్నాడు సుబ్బారావు. ఇద్దరూ ఎస్.ఎం.ఆర్. షాపింగ్ మాల్‌కి వెళ్లారు.


"రండి సార్! నాకు తెలుసు! ఒకటి కొన్న వాళ్లు మరొకటి కొంటారు అని... ఏం చూపించమంటారు?" అన్నాడు నవ్వుతూ సేల్స్‌మాన్.


"నిన్న మా సార్ కొన్న శారీ లాంటిది మరొకటి ఇవ్వు!" అన్నాడు సుబ్బారావు చిరాకుగా నా ఖర్మ అనుకుంటూ.

ఆ చీరకున్న ట్యాగ్‌లన్నీ చింపి, మామూలు కవర్‌లో పెట్టాడు విశ్వం.

"ఇది అవసరమా! మీ ఆవిడ అడిగిన






డబ్బులు ఇచ్చేస్తే పోయేది కదరా?" అన్నాడు సుబ్బారావు.

"నిజమే! ఇక్కడ కూడా 'వన్ ప్లస్ వన్' అయ్యింది!" అన్నాడు విశ్వం.

ఇది ఇక్కడితో ఆగితే చాలు అనుకుంటూ ఆఫీస్‌కి చేరారు ఇద్దరూ.

"కాంతం! నీకు తెచ్చిన చీర ఏ కలర్?" ఫోన్ చేసింది లక్ష్మి.

"లైట్ పింక్ కలర్... కొద్దిగా డార్క్‌గా ఉంటే బాగుండును!" అంది కాంతం.

"అవును! నాది లైట్ గ్రీన్ కలర్!" అంది లక్ష్మి.

"అవునట!... బెంగళూరులో చీరలు అన్నీ లైట్ కలర్‌లోనే ఉంటాయట!" అంది కాంతం.

"అదేమిటి? ఎప్పుడూ వినలేదే..." అంది లక్ష్మి సందేహంగా.

"సరేగాని, మధ్యాహ్నం వస్తావా? ఆ చీరలకి ఫాల్స్, జాకెట్ ముక్కలు తీసుకుందాం!" అంది కాంతం.

"సరే! నువ్వు ఎస్.ఎం.ఆర్.షాపింగ్ మాల్‌కి వచ్చేయ్! నేనూ వచ్చేస్తా!..." అంటూ ఫోన్ పెట్టేసింది.

"రండి మేడం... చీరలు కొత్త వెరైటీలు వచ్చాయి! చూపించమంటారా?" వినయంగా అన్నాడు సేల్స్‌మ్యాన్.

"అక్కరలేదు! మేము చీరలు బెంగళూరులో కొనుక్కున్నాం. వాటికి ఫాల్స్, జాకెట్ ముక్కలు ఇస్తే చాలు!" అన్నారు ఇద్దరూ గర్వంగా.

"అలాగా! చీరలు చూపించండి మేడం!" అంటూ ఆ చీరలు చేతిలోకి తీసుకుని...

"మేడం..." అంటూ అరిచాడు.

"ఏం!? ఏమైంది? అలాంటి చీరలు ఇంతవరకు చూడలేదా?" అంది కాంతం.

"చూడకపోవడం ఏమిటి మేడం?... ఇవి అమ్మింది నేనే కదా!" అన్నాడు వింతగా చూస్తున్న కాంతం వంక చూస్తూ,


"మొన్న కలెక్టర్ ఆఫీస్‌లో పనిచేసే సార్ ఒక చీర కొన్నారు. నిన్న మళ్ళీ ఇంకో సార్‌ను తీసుకు వచ్చి మరో చీర కొన్నారు. రేటు కూడా చాలా తక్కువ!" అంటూ మొత్తం వివరాలు చెప్పాడు సేల్స్‌మాన్ ఏదో గొప్ప పని చేసినట్టు.

ఒక్కసారిగా లక్ష్మి, కాంతం ముఖాలు వెలవెలబోయాయి.

ఇద్దరు ఒకేసారి సెల్ ఫోన్ తీసారు.

"ఏమండీ... నేను ఎస్.ఎం.ఆర్. షాపింగ్ మాల్‌లో ఉన్నాను. ఒకసారి వస్తారా! మీతో పనుంది."

"హాఁ! ..." అంటూ కూలబడ్డారు మిత్రులిద్దరూ.





# చంద్రముఖి

కంచనపల్లి ద్వారకనాథ్,
9985295605

**సంతోష్‌కి చంద్రముఖికి అంగరంగ వైభోగంగా పెళ్ళి జరిగింది. చంద్రముఖిని పెళ్ళి చూపుల్లో 'ఆ పేరు ఎందుకు నీకు పెట్టారు?' అని అడిగితే...**

**మా అమ్మాయి ముఖం 'చంద్రబింబం' ల ఉంటుందని చంద్రముఖి తల్లి తండ్రులు చెప్పారు.**

**పెళ్ళి అయ్యి సంవత్సరం గడిచింది.**

**ఒక రోజు "చంద్రా... అస్తమానం ఆ అద్దం ముందు నిల్చుని నీ ముఖం చూసు కుంటూ ఆ క్రీములు పూసుకుంటూ... ఉండడమేనా? నా కడుపులో తిరుగుతున్న ఆకలి ఎలుకలకు ఆహారం పెట్టేది ఏమైనా ఉందా?" అన్నాడు.**

"అబ్బా... ఏమిటండి మీ గోల! పెళ్ళి అయిన కొత్తల్లో ఏమో నా అందాన్ని తెగపొగిడేవాళ్ళు... నేను ఏ చీర కట్టినా, ఏ నగ పెట్టుకున్నా నా కళ్ళలోకి చూస్తూ ఈ చీరలో చాలా అందంగా వున్నావని,ఈ నగ పెట్టుకుంటే నీ అందం ముందు ఈ నగ అందం చిన్నబోయిందని ఇప్పుడేమో అలా అనటం లేదు! అందుకే ఈ అద్దం ముందు చాలాసేపు గడుపుతున్నాను." అంది.

"మన పెళ్ళి చూపుల్లో నీకు ఆ పేరు ఎందుకు పెట్టారు... అని అడిగినప్పుడు మీ వాళ్ళు చెప్పిన సమాధానంతో నీవు అందంగుంటావని చేసుకు న్నాను కదా! నీవు నిజంగానే అందంగా ఉంటావు. అస్తమానం నీ అందాన్ని పొగుడ్తూ వుంటే నీకు నా దిష్టి, లేదా వెగటు పుడుతుంది అని పొగ డడం లేదు అంతే! ముందు నా కడుపు సంగతి చూడు" అనగానే...

ముసి ముసిగా నవ్వుకుంటూ...

"ఊc! సరే వస్తున్నా వుండండి!" అని వంటింట్లోకి వెళ్ళిపోయింది చంద్రముఖి.

సంతోష్ వాళ్ళ ఆఫీసులో కొలీగ్ వాళ్ళ చెల్లెలి పెళ్ళి అని ఇంటికి వచ్చి పిలిచి వెళ్ళారు.

చంద్రముఖితో సంతోష్ వాళ్ళ పెళ్ళికి మంచి గిఫ్ట్ కొని తీసుకెళ్ళాలని...సాయంత్రం షాపింగ్‌కు పోవాలనుకున్నారు.

చల్లని సాయంత్రం షాపింగ్ కోసం రెడి అవుతున్నారు .

అద్దం ముందు నిల్చుని అందం చూసుకుంటున్న చంద్రముఖితో సంతోష్ – "రా! త్వరగా! ఆ అద్దం వదలవా ?" అన్నాడు .

"అబ్బా! ఉండండి ఇక్కడ కొంచం, పైట కొంగు సరిచేసుకుని చీర కుచ్చెళ్లు సరిగా పెట్టుకుని చీరకు జాకెట్ మ్యాచింగ్ అయిందా లేదా, చీరకు తగ్గ నగలు పెట్టుకోవాలి కదా!" అంటూ దీర్ఘాలు తీసింది.

"అయినట్టే!..." అంటూ కుర్చీలో కూలబడ్డాడు.


✦✦✦


గిఫ్ట్ కొనడానికి షాపంగ్ మాల్లోకి ఇద్దరు అడుగుపెట్టారు.


అద్దాలుతో దేదీప్యమానంగా వెలిగి పోతున్న లైట్లతో... అబ్బో ఇంద్ర లోకంలా వుంది.

చంద్రముఖి– "ఆహా! ఏమండి...ఇది గిఫ్ట్ షాపా ? లేక ఇంద్రలోకమా?" అంది .

"పద...పద! ఇది ఇంద్రలోకం కాదు! ఇక్కడకి వచ్చిన వాళ్ళను చూడు... అందరూ అందాలూ ఒలక బోస్తు షాపింగ్ చేస్తున్నారు . కొంటారో లేదో తెలియదు కానీ మీ ఆడ వాళ్ళు చీరల షాపుకు, నగల షాపులకు వెళ్లి అవి చూపించే వాళ్ళ చేతులు పడిపోయే వరకు అన్ని తీయించి చూస్తారు." అనగానే...






చంద్రముఖి– "అంటే మీలా ఎప్పుడు ఒక బ్లాక్, బ్రౌన్ కలర్ ప్యాంట్లు, గళ్ళు, చుక్కల షర్టు లేదా చినిగిన జీన్స్ ప్యాంట్లు కొన్నంత ఈజీ అనుకుంటున్నారా మా ఆడవాళ్ళ చీరలు, నగలు? మీ మాటలు వింటే మా ఆడవాళ్ళ మనోభావాలు దెబ్బతింటాయి." అంది.

"అంతొద్దులే! పద గిఫ్ట్ సెలెక్ట్ చేద్దాం!" అన్నాడు.

రకరకాల గిఫ్ట్‌లు ఉన్న కౌంటర్ వద్దకు వెళ్లి... "మ్యారేజ్ గిఫ్ట్ చూపించండి!" అన్నాడు.

"ఎంతలో ఏం కావాలి?" అడిగాడు షాపు కుర్రోడు."

"ఓ రెండు వేలల్లో చూపించు!"అన్నాడు సంతోష్ .

ఒక్కో గిఫ్ట్ తీసి చూపించ సాగాడు.

అన్నింటిని చూస్తూ... చంద్రముఖి కోసం పక్కకు తిరిగి చూడగా అక్కడ కనిపించలేదు. వెనక్కి తిరిగి చూస్తూ అంతా వెతకగా అక్కడ వున్న ఆడవాళ్ళ అందాలు, చీరలు, నగలు చూస్తూ ఉండడం గమనించి దగ్గరికి వెళ్లి...

"ఇక్కడకు వచ్చింది వాళ్ళ అందాలు చూడ డానికి కాదు! గిఫ్ట్ కొనాలి రా!"

"పదండి వస్తున్న అని అక్కడేవున్న అద్దంలో ముఖం చూసుకుని కదిలింది.

గిఫ్ట్ సెలెక్ట్ చేసి ప్యాక చేయించుకుని షాపు నుండి బయటికి వస్తు– "చంద్ర! మనం సెలెక్ట్ చేసిన గిఫ్ట్ ఎలా వుంది?" అన్నాడు సంతోష్.

"ఆఁ! చాలా బాగుంది!" అంది.




చంద్రముఖికి ఎదురుగా పెద్ద అక్షరాలతో మెరిసిపోతున్న... బ్యూటిపార్లర్ బోర్డు కన పడింది. మెదడులో మెరుపులాంటి ఆలోచన మొదలైంది. ఏవేవో ఊహించుకుంటూ వుండి పోయింది.

✦✦✦

రాత్రి అయ్యింది.

ఇద్దరు బెడ్‌రూమ్‌కి చేరారు.

"ఏమండి! నాకొక ఐడియా వచ్చిందండి!" అంది.

"ఏమిటీ ఆ ఐడియా?... నీ జీవితాన్ని అందాన్ని మార్చేస్తుందా?" అన్నాడు.

"వెటకారంగా మాట్లాడద్దండి! ఇన్నాళ్ళు మిమ్మల్ని ఏమి కోరలేదు... నేనే అందంగా వుంటే సరిపోతుందా?..." అంది.

"అంటే నన్ను అందంగా మారుస్తావా?" అన్నాడు.

" అబ్బా! అది కాదు... నేను ఒక బ్యూటీ పార్లర్ పెట్టి ఎంతోమంది అందగత్తెలను తయారు చేయదలుచుకున్నాను. అంది.

ఆ మాటకు ట్రాన్స్‌ఫారంలో దూరి షాక్ తిన్న ఉడుతలా అయ్యి... తేరుకుని...

"అవునా! అసలు బ్యూటీపార్లర్ అంటే అర్థం తెలుసా? ఎలాంటి వారికి ఏ సమస్యలు వున్నయో... వాళ్ళకి ఎలాంటి మేకప్, ఫేస్ ప్యాక్‌లు, ఐబ్రోకటింగ్, గోళ్ళు, వెంట్రుకలు కత్తిరించడం, జుట్టుకు రంగులు వేయడం లాంటివి ఎన్నో వుంటాయి... అవన్నీ నీవు

ఎలా చేస్తావు?" అడిగాడు.

చంద్రముఖి పకపకా నవ్వగా... బుగ్గలు ఎర్రబడ్డాయి.

"అయ్యో! మీరు ఎంత అమాయకులండి? ఈ రోజుల్లో గూగుల్, యూ ట్యూబ్‌లో అన్ని టిప్పులు, ట్రిక్కులు, చిట్కాలు లాంటవి ఏది కావాలంటే అది దొరుకుతుంది. ఆర్డర్ ఇస్తే ఇంటికే, సామగ్రి వస్తుంది!" అంది .

"అన్ని దొరికినా అనుభవం కావాలిగా!... ఎవరి దగ్గరన్నా చేరి నేర్చుకోవాలి!" అన్నాడు సంతోష్.

"ఎలాగైనా బ్యూటీపార్లర్ పెట్టాల్సిందే!" అని గట్టిగా అంది.

"ఏదోకటి ఆలోచిద్దాం! ముందు పడుకో!" అన్నాడు. ఇద్దరు నిద్రలోకి జారుకున్నారు.

అద్దం వదిలేసి చంద్రముఖి నోట్‌బుక్ పెట్టు కుని ఫోనులో గూగుల్, యూట్యూబ్‌లు చూస్తూ... బ్యూటీపార్లర్‌కి కావలసినవన్నీ నోటు చేసుకుంటోంది... కొన్ని రోజులు గడి చాక...ఒక దివ్యమైన రోజున ఆన్లైన్‌లో తెప్పించుకున్న బ్యూటీపార్లర్ సంబంధించిన సామగ్రిని అద్దం ముందు పెట్టుకుని పసుపు చీరలో ఉన్న చంద్రముఖి మురిసి పోతూ...

'ఇక ఆలస్యం చేయకుండా... నా మొదటి ప్రయోగం నా మీదే చేసుకుంటాను' అని నవ్వుకుంటూ...

ఒక సీసా మూత తీసి క్రీం చేతిలోకి తీసు కుని, ముఖానికి పట్టించి, మెల్లగా మోస్సాజ్




చేయడం మొదలు పెట్టింది.

ఒక పది నిముషాల తర్వాతా కుర్చీలో వెనక్కి వాలి కళ్ళు మూసుకుని పడుకుంది.

కొద్దిసేపటికి... మెల్లగా చేతులు, ముఖం మండటం ప్రారంభమై కొంతసేపటికి మిరప పొడి రుద్దుతున్నట్లు మండడం మొదలైంది.

చంద్రముఖి, సినీ చంద్రముఖిలా... గావు కేకలు, అరుపులు, పెడబొబ్బలు పెడుతూ... ఇల్లంతా గంతులు వేయసాగింది.

హాల్ నుంచి సంతోష్ కేకలు విని... పరు గున హాల్లోకి వచ్చి–

'చంద్రముఖికి నిజంగా చంద్రముఖి ఆవ హించిందా' అనుకుని...

భయంతో, గాబరాగా, కంగారుగా దగ్గరకు వెళ్ళి... చంద్రముఖిని సింక్ దగ్గరకు తీసుకెళ్ళి, ముఖం కడగగా మంట కొంచం కొంచంగా తగ్గింది.

కాని చంద్రముఖి... ముఖం అంతా నల్లని బొబ్బలు బొబ్బలుగా తాయారు అయింది.

సంతోష్ చంద్రముఖి ముఖం చూసి–

"చంద్ర ఎలా వున్న దానివి ఎలా అయిపో యవే" అంటూ డాక్టర్ దగ్గరికి పరుగెత్తాడు.

✦ ✦ ✦

హాస్పిటల్‌లో డెర్మటాలజిస్ట్‌తో జరిగిన అన్ని విషయాలు చెప్పాడు.

ముసుగును తీసి చంద్రముఖి ముఖం చూసి ఒక ఇంజెక్షన్ ఇచ్చి... కొన్ని మాత్రలు, క్రీం ఇచ్చి..."భయం లేదు...వారంలో మీ ముఖం మాములుగా అవుతుంది!" అని చెప్పి, చంద్రముఖి పూసుకున్న క్రీంను చూసి...

"మీకొక విషయం చెప్పాలి! మీరు కొనే క్రీములు, తినే తినిబండారాలు పాకెట్ల పైన సన్నని అక్షరాలు ఎలా వాడలో, ఎక్స్‌పైరీ డేట్ చదవకుండా...వాడకూడదు! డాక్టర్ అనుమతి లేనిదే మెడికల్‌షాప్‌లకు పోయి... స్వంతంగా మందులు తెచ్చి వాడుకోకూడదు. గుర్తు పెట్టుకోండి... ఆరోగ్యంగా వుండండి !" అని చెప్పి పంపేశాడు.

చంద్రముఖి వారం రోజులు అద్దం జోలికి పోలేదు.

చంద్రముఖి తోడు లేని అద్దం... బోసి పోయింది!





# మొగుడూ - మొబైలూ

లక్ష్మీ మదన్
7989916640

**"ఏవండీ! కాఫీ తాగుతారా? టీ తాగుతారా?" అడిగింది పార్వతి.**

**మొబైల్ చూస్తూ బిజీగా ఉన్నా గంగాధర్ ఏమీ జవాబు ఇవ్వలేదు.**

**దగ్గరకొచ్చి గట్టిగా అరిచింది.**

**"ఏంటి ఇక్కడ టిఫిన్ పెడితే తిన లేదా?" అన్నది కోపంగా.**

**గంగాధర్ ఒక్కసారిగా పార్వతి వైపు చూసి... ఫోన్ వైపు చూస్తూ ఉండిపోయాడు.**

**ఇక అసలు విషయం గుర్తొచ్చి లోపలికి వెళ్లి మొబైల్ తీసుకుని గంగాధర్‌కు ఫోన్ చేసింది. వెంటనే ఫోన్ ఎత్తాడు.**

"ఏంటి పార్వతి?" అని అడిగాడు మృదువుగా.

"నా కర్మ! కర్మ!!" అని పళ్ళు నూరుకుంటూ...

"అక్కడ టేబుల్ మీద ఇడ్లీ పెట్టాను తినండి! ఇడ్లీ తిన్న తర్వాత టీ తాగుతారా? కాఫీ తాగుతారా?" అడిగింది కోపాన్ని అణచుకొని...

"ఓ ఇడ్లీలు పెట్టావా? మరి అప్పుడే ఫోన్ చేసి చెప్పలేదు ఎందుకు? సరే నువ్వు అడిగిన రెండవ ప్రశ్నకు మళ్ళీ ఫోన్ చేస్తే చెప్తాను!'...' అంటూ ఇయర్‌ఫోన్స్ చెవిలో పెట్టుకొని తినసాగాడు.

పార్వతికి కోపం మామూలుగా రావడం లేదు.

చక్కగా రిటైర్ అయిన తర్వాత కబుర్లు చెప్పుకుంటూ టిఫిన్ చేయడం కాఫీ తాగడమో చేద్దామనుకుంటే, ఆ దిక్కుమాలిన ఫోన్ పట్టుకొని వదలడం లేదు. ఏది అడగాలన్నా ఫోన్లో అడగాల్సి వస్తుంది..." అనుకుంటూ తల బాదుకుంది.

గంగాధర్ నిజాయితీ, బాధ్యతగల ఉద్యోగి.. ఉద్యోగం చేసినన్ని రోజులు ఆఫీసు పని తప్ప దేనిమీద ధ్యాస ఉండేది కాదు. చివరికి భార్య పిల్లల పేర్లు కూడా మర్చి పోయేవాడు.

ఒకసారి భార్య పిల్లలతో కలిసి ఆఫీసు వాళ్ళు భోజనానికి పిలిస్తే వెళ్లాడు.

వెళ్లినప్పటి నుండి ఆఫీసు విషయాలే మాట్లాడసాగాడు.

ఆ ఆఫీసర్ భార్య వచ్చి... "ఇక్కడ కూడా ఆఫీస్ విషయాలేనా? కాస్త అందరం మామూలు విషయాలు మాట్లాడుకుందాం!" అన్నది.

పార్వతికి కూడా మనసులో అదే ఉంది. కానీ గంగాధర్ తను చెప్తే అసలు వినడు. ఆమె ఆ మాట అన్న తర్వాత హమ్మయ్య అని మనసులో అనుకుంది.

ఆ ఆఫీసర్ గంగాధర్‌ను అడిగాడు.

"గంగాధర్! పిల్లలు చక్కగా ఉన్నారయ్యా వాళ్ల పేర్లు ఏంటి? ఏం చదువుతున్నారు?" అడిగాడు.

"వీడి పేరు పేరు..."అంటూ నసుగుతుంటే పక్కనుండి పార్వతి మెల్లగా పేరు అందించింది.

చదువు గురించి అడుగుతే అసలు సంబంధం లేని క్లాస్ చెప్పాడు. పార్వతికి తల తీసేసినట్లు అనిపించింది.

ఇంటికి వచ్చాక గంగాధర్‌తో పెద్ద గొడవే పెట్టుకుంది.

"నీ పిల్లల పేర్లు, చదువులు మరిచిపోతే ఇంకెందుకు?... అసలు మేము కాకుండా ఇంకా వేరే కుటుంబం ఉందా ఏంటి నీకు? నాకు అదే అనుమానంగా ఉంది. చివరికి మన పనిమనిషి ముందు కూడా నా పేరు పార్వతి అయితే సరస్వతి అని పిలిచావు!"అంటూ ముక్కు చీదుతూ ఏడవసాగింది.

ఇదేమీ అర్థం కాని పిల్లలు వాళ్ళ ఆటల ధ్యాసలో వాళ్లు ఉన్నారు.

అసలు ఏ పని చెప్పినా కూడా ఒకటి చెప్తే ఒకటి చేసేవాడు... లిస్టు రాసిస్తే ఆ లిస్టు ఎక్కడో పడేసి అవసరం ఉన్నవి మానేసి అవసరం లేనివి తెచ్చేవాడు.


ఒకసారి పార్వతి 25 కిలోల బియ్యం 5 కిలోల కందిపప్పు తీసుకొని రమ్మని చెప్తే...

5కిలోల బియ్యం... 25కిలోల కందిపప్పు తెచ్చాడు. అది కూడా టూర్ వెళ్లి వస్తూ మధ్యలో కొన్నాడు. కనీసం వాపస్ ఇవ్వడానికి కూడా వీల్లేదు.

"ఉన్నది నలుగురం 25 కిలోల కందిపప్పు నేను నెత్తిలో పోసుకోవాలా?"అంటూ గుడ్లు ఉరిమి చూసింది.

అవేమీ పట్టించుకోని గంగాధర్...

"నేను నీకు ముందే చెప్పాను... ఇలాంటి పనులు నాకు గుర్తుండవు... ఆఫీసు పనులు బోలెడు ఉంటాయని! అయినా నువ్వు వెళ్ళి



తెచ్చుకోవచ్చు కదా"అన్నాడు కోపంగా.

"కూరగాయలు ఇంకా మిగతా సామాన్లన్నీ నేనే తెచ్చుకుంటున్నాను. బియ్యం, పప్పులు మాత్రమే మీకు చెప్పాను. అది కూడా ట్రాన్స్‌పోర్ట్ కలిసి వస్తుందని! ఈ రెండు పనులు కూడా చేయకుంటే ఎందుకండీ! రేపు ఆఫీసు వాళ్ళు మీకు సన్మానం చేసి కిరీటం ఏం పెట్టరు! ఎంత ఎక్కువ పని చేసినా, అదే జీతం ఇస్తారు! మమ్మల్ని కూడా మరిచిపోయి ఆఫీసుకు ఊడిగం చేస్తున్నారు!"అంటూ అరిచింది.

ఇవన్నీ ఏమీ వినకుండా టీవీ చూస్తూ కూర్చున్నాడు గంగాధర్.

అది కూడా ఎప్పుడు న్యూస్‌ఛానల్ మాత్రమే పెట్టుకుంటాడు. విన్న వార్తలే వినడం... ఓ ఛానల్ లో వార్తలు అయిపోతే మరొక ఛానల్‌కి వెళ్లడం... ఇంతే తప్ప ఒక సినిమా కానీ పాటలు కానీ ఏవీ ఇష్టమే ఉండదు.

ఎన్నోసార్లు బ్రతిమి లాడితే సినిమాకు తీసుకెళ్లేవాడు. అది కూడా కష్టంగా వచ్చేవాడు.

సీట్లో కూర్చొని సినిమా మొదలు కాగానే ఇక రన్నింగ్ కామెంట్రీ మొదలు పెట్టేవాడు...

ఆ సినిమా డైరెక్ట్ చేసింది పార్వతి అన్నంతగా తిట్టేవాడు.

ఇంటికి వచ్చేవరకు ఆ తిట్ల పురాణం కొనసాగేది.

పార్వతి కర్మానికి ఇంటికి వచ్చేవరకు ఇంటి ముందు చుట్టాల మంద ఎదురుచూస్తూ కూర్చునేది. మొబైల్ ఫోన్లు లేని కాలం అది.

సినిమాతో కొంత తలనొప్పి తెచ్చుకుంటే, భర్త తిట్లకు మరింత తలనొప్పి పెరిగి ఈ చుట్టాల మందను చూసిన తర్వాత తల పగిలి పోయేది.

ఇంట్లోకి వచ్చి చచ్చినట్లు వంట చేసి అందరికీ వడ్డించి పడుకునే వరకు 12 దాటేది.

అసలు సినిమా జోలికి పోవద్దు అనుకునేది. కానీ మానవ నైజం కదా!... ఎప్పుడైనా మళ్ళీ చూడాలి అనిపించేది.

ఉద్యోగం చేసినన్ని రోజులు అతని ప్రవర్తన అలా ఉండేది.

ఇక రిటైర్ అయ్యాడు సంతోషంగా ఏ యాత్రలో... సాయంత్రాలు



"సినిమానా ఇది! దరిద్రం సినిమా! వాడేంటి అలా ఉన్నాడు?... ఏమిటి హీరోయిన్ అలా ఉంది?" ఇలా కామెంట్రీ మొదలయ్యేది.

సినిమా చూడటం కన్నా ఇంట్లో ఉండటమే హాయి భగవంతుడా అనిపించేలా చేసేవాడు...

ఇలా కామెంట్రీ చేసి చేసి...కాసేపటికి నిద్ర పోయేవాడు.

టికెట్ వేస్ట్ అయితే అయింది ఆయన నిద్ర పోవడమే బాగుంది అనుకునేది పార్వతి.

దురదృష్టవశాత్తూ సినిమా మొత్తం ఆయన చూసి... ఒకవేళ ఆ సినిమా బాగా లేకుంటే...

ఏ సినిమాకో పోవచ్చు అనుకుంటే, ఇలా మొబైల్‌కి అడిక్ట్ అయి పోయాడు. అందులో పిల్లలు పెళ్లిళ్లు అయి ఉద్యోగాల పేరుతో దూరంగా ఉంటున్నారు. హాయిగా ఉందామనుకుంటే గంగాధర్ ఇలా తయారయ్యాడు.

కాసేపయ్యాక మళ్ళీ ఫోన్ చేసింది పార్వతి.

"టీ తాగుతారా! కాఫీ నా?" అన్నది.


"ఏదో ఒకటి తీసుకొని రా! అయినా నాకు టిఫిన్ పెట్టలేదు ఏంటి?" అన్నాడు.

"కాస్త కళ్ళు కిందికి చూడండి! టిఫిన్ ప్లేట్ కనిపిస్తుంది" అన్నది.



# నవ్వే మందు

ప్రసిద్ధ




"అవును తింటున్నానుగుణ దోస పేపర్‌లా ఉంది ఏంటి?.." అన్నాడు.

"దోస ఎక్కడినుండి వచ్చింది?... నేను పెట్టింది ఇడ్లీ కదా!..."అంటూ కంగారుగా బయటకు వచ్చింది.

గంగాధర్ మొబైల్ చూసుకుంటూ... న్యూస్ పేపరు చట్నీలో అద్దుకుంటూ నోట్లో పెట్టు కుంటున్నాడు.

పార్వతికి ఏం చేయాలో అర్థం కాలేదు.

దగ్గరికి వచ్చి ఆ పేపర్ లాక్కొని బయట పడేసి ఇడ్లీ ప్లేట్‌ను గట్టిగా అతని ముందుకు జరిపింది.

మళ్లీ ఫోన్ చేసి–

"ఈసారి ఇడ్లీ ఉంది తినండి!" అని చెప్పింది.

ఇలా ప్రతి విషయానికి ఫోన్లో చెప్పడం తలనొప్పి అయిపోయింది.

ఇంతలో పక్కింటి సీతాలక్ష్మి ఫోన్ చేసింది.

"ఏం చేస్తున్నావ్ పార్వతి?!... పక్క పక్కనే ఉన్నాం కానీ కలుసుకోవడం కూడా కుదరడం లేదు!" అన్నది.

"ఏం చెప్పను సీతా! నా కష్టాలు... ఆయన రిటైర్ అయినప్పటి నుండి ఇలా చేస్తున్నాడు." అంటూ వివరంగా అన్ని చెప్పింది.

"బాగానే ఉంది సంబరం! డోలు వెళ్లి మద్దెలకు చెప్పిందట!... నా పరిస్థితి అంతకన్నా దారుణంగా ఉంది. అందులో ఈ మధ్య పిల్లలందరూ ఇక్కడే ఉన్నారు... నీతో మాట్లాడదామంటే కూడా కుదరలేదు..."అంటూ తన కష్టాలు చెప్పుకుంది.

"మరి దీనికి పరిష్కారం లేదా?!"అన్నది పార్వతి.

"ఇన్ని రోజులు ఆఫీసు పనుల వల్ల అదే లోకంలో ఉన్నారు. ఇప్పుడు మొబైల్ దొరికే సరికి వారికి కొత్త ప్రపంచం చూసినట్లు అనిపించింది. కానీ... కొన్ని రోజులు ఎంజాయ్ చేయని! తర్వాత వాళ్లే దారికి వస్తారు!" అన్నది సీతాలక్ష్మి.


✦✦✦

ఒకరోజు కూతురు పిల్లలను తీసుకొని వచ్చింది. పిల్లలతో కూడా ఏదో ముక్తసరిగా మాట్లాడి మళ్లీ ఫోన్ పట్టుకుని కూర్చున్నాడు. పిల్లల కూడా తాతతో ఏదైనా మాట్లాడాలంటే ఫోన్లోనే అనే విషయం అర్థమైంది.


చివరికి ఎలాంటి పరిస్థితి వచ్చిందంటే... బాత్రూంలోకి వెళ్లినా ఫోన్ తీసుకొని వెళ్లేవాడు. ఒకరోజు పొరపాటున మొబైల్ టాయిలెట్‌లో పడిపోయింది. మళ్లీ కొత్త ఫోన్ కొనే వరకు పిచ్చి పట్టిన వాడిలాగా ప్రవర్తించాడు.

చివరికి సీతాలక్ష్మి, పార్వతీ కలిసి ఒక ఉపాయం ఆలోచించారు.

ఓ రోజు పొద్దున్నే ఫోన్ పట్టుకొని కూర్చున్న గంగాధర్‌కి ఒక ఫోన్ వచ్చింది.





"మీ పేరు గంగాధర్ కదా!.." అన్నది అవతల గొంతు.

"అవును!" అని చెప్పాడు.

"మీరు మొన్న రిటైర్ అయ్యారు కదా!... మీ మీద కొన్ని కేసులు ఉన్నాయి. ఆఫీసుల్లో అమ్మాయిలని వేధించేవారట!... వాళ్ళందరూ కంప్లైంట్ చేశారు... దీనికి మీ సమాధానం ఏమిటి?" అన్నాడు.

"రామ రామా!... నేను ఎవరి జోలికి వెళ్లే వాడిని కాదండి. నా పని ఏదో నేను చేసుకునే వాడిని!" అన్నాడు కంగారుపడుతూ.

"అదంతా నాకు తెలియదు... రేపు నేను మళ్ళీ ఫోన్ చేస్తాను. ఫోన్ ద్వారా నాకు క్లారిటీ దొరకకుంటే... ఆ అమ్మాయిని తీసుకొని మీ ఇంటికి వస్తాను!" అన్నది అవతలి గొంతు.

ఈ ఫోన్ కాల్ రావడంతో... భయపడి పోయాడు గంగాధర్.

అసలు ఫోన్ ముట్టు కోవాలంటే భయపడు తున్నాడు.

ఏమీ తెలియనట్లుగా పార్వతి అడిగింది.

"ఏమండీ! మొబైల్ ఛార్జింగ్ పెట్టారా!... అసలు ఈ రోజు ఫోన్ పట్టుకోలేదు!" అన్నది.

"ఏమీ లేదులే తలనొప్పి వస్తుంది... నాకు ఏవైనా ఫోన్ కాల్స్ వస్తే నువ్వు ఎత్తు!..." అన్నాడు ఏమీ తెలియనట్లుగా.

వచ్చే నవ్వును ఆపుకుంటూ... "సరే నండీ! మీరు రెస్ట్ తీసుకోండి!" అని చెప్పింది.

తెల్లవారి ఫోన్లో పార్వతి మాట్లాడింది.

"ఎవరు ఫోన్ చేసింది?..." అడిగాడు.

"ఆఫీసు గురించి ఏదో మాట్లాడుతున్నా రండి!... మీ గురించి ఏదేదో చెబుతున్నారు నేను గట్టిగా అరిచేశాను!" అన్నది.

"అవునా!... అసలు నాకు అర్థం కాలేదు పార్వతి!" అన్నాడు.

"మీరు ఫోన్ ఎత్తకండి! నేను ఏదో విధంగా మాట్లాడేస్తాను!" అన్నది పార్వతి.


అలా కొన్ని రోజులు ఫోన్ నుండి దూరంగా పెట్టగలిగింది గంగాధర్ని.

అసలే సిన్సియర్‌గా ఆఫీసు పని చేసుకున్న గంగాధర్‌కు బయట ప్రపంచం ఎక్కువగా తెలియదు... నోటి వాటం కూడా లేదు!

పార్వతి ఎలాగైనా మాట్లాడుకొని అని అనుకొని... పుస్తకాలు చదవడం, టీవీ చూడటం అలవాటు చేసుకున్నాడు.

సీతాలక్ష్మి వాళ్ళ ఇంట్లో కూడా ఇలాగే జరగడం వల్ల ఆమె భర్త కూడా ఎవరో ఒక రితో కబుర్లు చెప్పుకోవాలని ఆశిస్తూ వీళ్ళింటికి రావడం మొదలుపెట్టాడు. అలా వీళ్ళిద్దరూ స్నేహితులై బయటకు వెళ్లడం, ఏవైనా ఉపయోగమైన పనులు చేయడము చేస్తూ కాలం గడుపుకున్నారు.

సీతాలక్ష్మి, పార్వతి హాయిగా ఊపిరి పీల్చుకున్నారు.






ప్రతి నెలా ఇతర భాషలకు చెందిన ఒక
భారతీయ కార్టూనిస్టుల పరిచయం

నిర్వహణ: నాగిశెట్టి


## శ్రీ నారాయణన్ తెవన్నూర్

ఈ నెల **'ఇండియన్ ఇంక్'**లో కేరళకు చెందిన ప్రముఖ కార్టూనిస్ట్, పెయింటర్ మరియు యానిమేటర్ శ్రీ నారాయణన్ తెవన్నూర్ (Narayanan Thevannur) పరిచయం చేస్తున్నాము.

కేరళ నివాసి అయిన శ్రీ నారాయణన్ తెవన్నూర్ గొప్ప కార్టూనిస్ట్, చిత్రకారుడు మరియు యానిమేటర్.

వీరు 24.05.1975 లో జన్మించారు. వీరి తండ్రి శ్రీ యస్ మాధవన్, తల్లి శ్రీమతి లక్ష్మికే కుట్టి. భార్య ఆశ, కూతురు నీల.

కేరళ యూనివర్సిటీ నుంచి బీఏ డిగ్రీ, తిరువనంతపురంలో కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ నుంచి పెయింటింగ్‌లో బీఎఫ్ఏ పట్టా పొందారు.

















దేశంలోని ప్రముఖ యానిమేషన్ సంస్థల్లో ఒకటైన 'టూంజ్ యానిమేషన్ ఇండియా'లో 'ఇన్ బిటివీన్ ఆర్టిస్ట్'గా తన ప్రయాణాన్ని ప్రారంభించి, ఆ తర్వాత 'ఎపిక్ స్టూడియోస్'లో యానిమేషన్ సూపర్‌వైజర్‌గా, బైజూస్ సంస్థలో స్టోరీ బోర్డ్ ఆర్టిస్టుగా పనిచేశారు.

ప్రస్తుతం శ్రీ నారాయణన్ 'ప్రయాణ్ యానిమేషన్ స్టూడియో'లో యానిమేషన్ డైరెక్టర్‌గా సేవలందిస్తున్నారు.

వీరి మొదటి కార్టూన్ తాను ప్రీ డిగ్రీలో ఉండగా 'సఖి' అనే వారపత్రికలో ప్రచురింపబడింది. తరువాత వీరి కార్టూన్లు మలయాళ మనోరమ, మాతృభూమి, కేరళ కౌముదితో పాటు అనేక పత్రికలలో ప్రచురింపబడ్డాయి.

2013 లో వీరికి చిత్రకళారత్న అవార్డు లభించింది.

ఫైన్ ఆర్ట్స్ కాలేజీలో అడ్మిషన్ దొరకడమే తన జీవితంలో సరికొత్త మలుపు అంటారీయన. అక్కడ నేను ఎంతో నేర్చుకున్నాను. పెద్ద పెద్ద ప్రముఖ చిత్రకారులను కలుసుకున్నాను. వారి గొప్ప గొప్ప చిత్రాలను చూసే అవకాశం, అవి ఎలా వేస్తారో తెలుసుకునే అవకాశం దక్కింది అని ఆనందంగా నారాయణన్‌గారు చెబుతారు.

అలాగే Toonz animationలో జాయిన్ అయ్యిన తరువాత ప్రముఖ యానిమేటర్స్‌ని కలుసుకునే అవకాశం కలిగి, కార్టూనింగ్ పై అమితమైన ప్రేమ కలిగింది అంటారీయన.

నారాయణన్ తెవన్నూర్ గారు ఎక్కువగా కాలం సైజ్ కార్టూన్లు గీస్తూ ఉంటారు. బొమ్మలు నీట్‌గా అందంగా పొందికగా ఉంటాయి.

ఎక్కువగా సోషల్ కార్టూన్లు వేయడానికి ఇష్టపడే వీరు, అప్పుడప్పుడు కాప్షన్‌లెస్ కార్టూన్లు వేస్తూ ఉంటానని తెలియజేశారు.

**విశేషాలు**


✦ మలయాళంలోని అన్ని ప్రధాన పత్రికల్లో నిరంతరం, ఎంతో అభిరుచితో కార్టూన్లు సృష్టిస్తున్నారు.

✦ విద్యార్థులకు చిత్రకళను నేర్పిస్తూ ఆర్ట్ టీచర్‌గానూ రాణిస్తున్నారు.

✦ కార్టూన్ రంగంలోకి ఎక్కువమంది కార్టూనిస్టులు రావాలని, మన దేశంలో మంచి కార్టూనిస్టులు తయారవ్వాలని ఈయన కోరుకుంటున్నారు.

వీరి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని, భారతీయ కార్టూన్ రంగంలో మరింత రాణించాలనీ తెలుగు కార్టూనిస్టులంతా కోరుకుందాం.

**గమనిక:** మా పాఠకుల సౌలభ్యం కోసం క్యాప్షన్‌లు తెలుగులోకి అనువదించబడింది.




ఈ నెల రచయితలు:

✦ మచ్చ విజేందర్ ✦ వింజమూరి శర్మ

**ఫ్లాష్‌బ్యాక్**

శేషాచలం పదవీ విరమణ చేశాక, వచ్చిన డబ్బులలో మిగిలిన ఓ లక్ష రూపాయతో తన చుట్టూ ఉన్న వాళ్ళని వాడుకుని ఒక చిన్న ఓటీటీ సినిమా తియ్యాలన్న ఉద్దేశంతో పరిచయస్థులను వాడుకునే క్రమంలో నానా పాట్లు పడుతుంటాడు.

(గత సంచిక తరువాయి)

## ఇరవై నాల్గవ సీన్- మచ్చ విజేందర్

"ఈరోజు లేచిన గడియ బాగుంది కాబట్టి... ఆమాత్రం లోచెడ్డీ వేసుకున్నాడా తింగరోడు. లేదంటే నా పరిస్థితేమిటీ?.. అమ్మో! ఎంతపెద్ద ప్రమాదం నుండి బయటపడ్డానో! " అని గొణుక్కుంటూనే షూటింగ్ ప్రారంభించాడు ఏకనాథం.

శేషాచలానికీసారి ఫోజులో కొంచెం క్వాలిటీ తగ్గినట్టనిపించి, సురేషుకు దగ్గరగా వెళ్లి... "నాలిక కొరుకుతూ, దవడలూ పిడికిళి కాస్త గట్టిగా బిగించాలి. కోపంతో మెడమీదా, చేతులమీదా నరాలు ఉబికి పైకిరావాలి!" అని రెచ్చగొడుతుంటే...

అతను చెప్పినట్టే చేస్తున్నాడు సురేష్.

అయినా సంతృప్తి చెందక ఇంకేదో చెప్పబోగానే..."ఎహే! ఏందివయా నీలొల్లి. ఊకె శెవ్వుకాడ జొర్రీగెలెక్క ఒకటే గుల్గవడ్తివి! గిది సైన్మషూటింగా లేకపోతే సాకిరేవా... ...ఏందో బల్మీటికి నాల్కె గొరికియ్యబడ్తివి, పండ్లు నూరియ్యబడ్తివి, శేతులు పిశ్కియ్య బడితివి, నరాలుబ్బియ్యమంటుంటివి. గిదేం యాక్షనింగ్వయా! నాది నాల్కెనా నల్లిబొక్కనా. గిట్లనే గొరుకుతె నా నాల్కె నడిమిట్లకు దెగుతది. గట్టిగ నూర్తె ఉన్న పండ్లూశిపోతయ్. ఏమనుకుంటానవ్ గివ్వి నరాలా నల్లపూసల గొలుసులనుకుంటివా? ఇంక జెర్రశేపు గిట్లనే సాగదీశిన్ననుకో పుటుక్కునదెగి పులుసులెక్క గార్తది నానెత్తురు. గసోంటియన్నీ గ్రాఫిస్కుల సూపియ్యాలె... నువ్ గట్టిగ పిస్కుపిస్కుమంటాంటె మీదికెల్లి ముక్కులజొచ్చిన గాలి కింది కెల్లెల్లిపొయెటట్టున్నది. గిదేం షూటింగ్వయా! నీస్జెయ్యపో!" అనుకుంటూ అక్కడ్నుండి వెళ్ళిపోవడానికి ప్రయత్నించాడు సురేష్.

ఆ మాటలకు నవ్వాలో ఏడవాలో తెలియక నెత్తిగోక్కుంటూ...

"అలాక్కాదు సురేష్! చేసే సినిమా నాచురలుగా రావాలనేదే నా ఆరాటం తప్ప నిన్నేదో ఇబ్బంది పెట్టాలనికాదు. నటుడన్నాక నవరసాలొలికించాలోయ్..." నచ్చజెప్పబోయాడు.

"ఏం రసాలో ఏందో!... నాలుగుతీర్ల దెప్పియ్.... నరాలుబ్బిచ్చి ఉబ్బిచ్చి నాల్కెండిపోతాంది... జెర కడుపుల సల్లగనన్నుంటది. ముందుగాలగాపన్జాడు." చిరాకుపడుతూ అన్నాడు సురేష్.

"తిండిబోతు వెధవ! పండ్ల రసాలనుకున్నట్టున్నాడు." అని లోలోపలే తిట్టుకుని...

తర్వాతి సీనంతా ఇద్దరికీ వివరించాడు శేషాచలం.

పక్కనున్న బీరుసీసాను పగులగొట్టి సురేషును పొడవడానికి మహేష్ పరిగెత్తుకుంటూ వస్తుంటే... తప్పించుకోవడానికి మహేషును గట్టిగా కడుపులో తన్నాలి. కానీ నటించాల్సిన సన్నివేశంలో జీవించాడు సురేష్.

"అమ్మా!" అని పెద్దగా అరుస్తూ వెళ్ళి అటు పక్కగానున్న మంచంమీద దభేళ్మని పడ్డాడు మహేష్.


మంచం పుటుక్కున విరిగిపోయింది.

దానిమీదున్న కోడిపుంజు గాల్లోకెగిరి సురేష్ మీదపడి దాడిచేస్తూ గోళ్ళతో మొహమంతా రక్కింది.

"ఫెంటాస్టిక్! ఆహాహా... ఏమినటనా? ఏమినటనా!... ఇంతవరకు ఇంత నాచురాలిటీ ఉన్నటువంటి నటనా కౌశలాన్ని నేనెక్కడా చూడ లేదు." అంటూ పొగిడేస్తున్నాడు ఏకనాథం షూట్ చేస్తూనే.

నెత్తురొడుతున్న మొహాన్ని దాచుకుంటూ సురేష్ అక్కన్నుండి పరుగు లంకించుకున్నాడు.

హఠాత్పరిణామానికి నిశ్చేష్టుడై, అటు గణేషును, ఇటు చాముండే శ్వరిని తలచుకొని శేషాచలం తలపట్టుక్కూర్చున్నాడు.




## ఇరవై నాల్గవ సీన్-
## వింజమూరి శర్మ

తలపట్టుక్కూర్చున్న శేషాచలాన్ని చూసి ఏకనాథం-

"అదేంటండీ శేషాచలం గారు! ఇంతవరకు ఇంత అద్భుతమైన నటనా ప్రతిభను నేనెప్పుడూ చూడలేదు... ఎంతో గొప్పగా చిత్రీకరిం చానని పరమానందంగా నేనుంటే..." మీరేమో తలపట్టుక్కూర్చున్నారు అని అనుమానంతో కూడిన ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశాడు.

అలాంటి అసందర్భమైన సమయంలో... ఆనందంగా ఉన్నానని చెప్తున్న ఏకనాథంని చూసి...

ఒక్క ఉదుటున లేచి నిలబడి శేషాచలం- "ఏమయ్యా ఏకనాథం! ఏమైనా మతి ఉండే మాట్లాడుతున్నావా? నీ మొహం మండా! నేనేమో హడలి చస్తూంటే... నువ్వేమో అద్భుతమైన నటనా ప్రతిభ అంటూ, ఎంతో సహజంగా నటించారని... ఇంతవరకు ఇలాంటి సహజ సన్ని వేశాన్ని చిత్రీకరించలేదని తెగ సంబరపడిపోతున్నావు... అలా చూడు ఆ మహేష్ ఆ మంచం మీద పడి కడుపు నెప్పితో... 'అమ్మ!...' అని పెద్దగా అరచిన అరుపు విని... మన కాలనీ డైనోసార్ ఏ నిముషంలో అయినా మన భరతం పట్టేందుకు పరుగు పరుగున రావచ్చు. ఆ సురేష్ అలా నెత్తూరొడుతున్న మోహాన్ని దాచుకుంటూ పరుగులంగించు కున్నాడు అంటే అదేదో మహా గొప్ప నటన అని సంబరపడిపోకు...




నిర్ఘుంగా ఆ కోనసీమ కోడిపుంజు... వాడి మోహాన్ని పరపరా కొండముచ్చు గీరినట్టుగా గీకి పారేసింది. నేను చెప్పింది బుర్రకెక్కు తోందా! లేక ఇంకా మహాగొప్ప నటనా ప్రతిభ, తోక్కా... తోలు అంటూ ఆలోచిస్తున్నావా!...

అలా పందులు చీకిన తాటిపండు లాంటి ఆ సురేష్ మోహం చూసి ఆ గణేష్ గంగవెర్రు లెత్తుతూ ఈ పాటికి నాకోసం వాడి జీపును పంపే ఉంటాడు. ఈసారి నాకు తోడుగా నిన్ను ఆ జీపులో పడేసి తీసుకెళ్ళడం ఖాయం."

"అలా మీరు కంగారు పడుతూ నన్నెందుకు కంగారు పెడతారు డైరెక్టర్ గారు! నాదేముంది మీరు 'స్టార్ట్ కెమెరా' అంటేనే కదా, నేను నా కెమెరాలో ఆ అధ్భుతమైన సన్నివేశం చిత్రీకరించాను. అంతే ఇంతకు మించి నా ప్రమేయం ఏం లేదు!" అంటూ కెమెరాను పసిబిడ్డను గుండెలకు హత్తుకొన్నట్లు హత్తుకొని సురేష్ కన్న వేగంగా లేడి పిల్లలా పరుగులంగించుకునేందుకు ఏకనాథం లేచి నిలబడే సరికి... వెనుక నిలబడి వీరిద్దరి మాటలు వింటున్న రాజ్యం పిన్ని, ఏకనాథం జబ్బని ఒక ఉడుము పట్టు పట్టింది. ఆవిడ సడెన్‌గా ఆ సమయంలో అక్కడ ప్రత్యక్షమయ్యేసరికి, శేషాచలం, ఏకనాథం ఒకరి మొహాలు ఒకరు చూసుకున్నారు.

"ఏం లేదురా శేషా!... నువ్వు ఈ పూట మహేష్, సురేష్‌ల ఫైటింగ్ సీన్ షూటింగ్ చేస్తున్నావని తెలిసి, కాంతంతో చెప్పి ఇలా వచ్చాను... అప్పుడే ఈ ఏకనాథం నీతో మాట్లాడటం వినడం మొదలుపెట్టాను... మీరేం కంగారు పడకండి!" ఆవిడ మాట పూర్తవకుండానే గణేష్ మనుషులు జీపు తీసుకుని వచ్చి శేషాచలంని జీపెక్కించేశారు.

ఈ హఠాత్పరిణామాన్ని చూసి కళ్ళెర్ర జేసి రాజ్యం పిన్ని – "ఎవ్వర్రా మీరు!... నా బిడ్డ శేష్‌ని అలా జీపెక్కంచి తీసుకుని వెడుతున్నారు? నా సంగతి మీకు తెలీదు... మా విజయనగరంలో మా వీధిలో నేనంటే అంతా భయపడిచస్తారు!" అని ఆవిడ అంటుండగానే, ఆవిడని కూడా జీపెక్కించేశారు గణేష్ మనుషులు.

ఇదే అదననుకుని, ఎవరికి కనబడకుండా, ఏకనాథం తన గుండె కాయ లాంటి కెమెరాను చంటిబిడ్డలా జాగ్రత్తగా పట్టుకుని పీటీఉషలా పరుగోపరుగు...

అదే సమయంలో చాముండేశ్వరి తన అపార్ట్‌మెంట్ నుంచి షూటింగ్ జరుగుతున్న చోటుకు బయలుదేరింది.

షూటింగ్‌లో మగేష్ ఈరోగా ఎట్లున్నాడో చూద్దామని అనుకుంటూ బయటకొచ్చిన, ఆవిడకు ఎదురుగా ఆపసోపాలు పడుతూ పరుగెడున్న ఏకనాథం కనిపించేసరికి, ఏదో అనుమానం వచ్చి, ఆయనకి అడ్డంగా నిలబడి, ఒక్కసారి ఆయన జబ్బ పట్టుకుని...

"ఏమైంది ఏకనాథం! ఎందుకట్ల పరుగు పెడుతున్నవు? ఏమైంది?!" అని అడిగేసరికి ఆవిడ పట్టిన ఉడుం పట్టుకు, నెప్పిపెడుతున్న జబ్బ చూసుకుంటూ, అక్కడ జరిగిన షూటింగ్ వివరాలను... "కట్టె కొట్టె తెచ్చె... " రీతిన చెప్పడం తప్పలేదు ఏకనాథంకి.


ఆ మాట వినగానే... చాముండేశ్వరి ఇంక ఏం తోచక, ఏకనాథం జబ్బ వదిలేసింది.

అంతే ఆ డైనోసార్ ఒక్క ఉదుటున–

"ఏమైందిరా నా మగేష్కు!... ఏడరా? ఆ డైరెక్టరు!" అంటూ నాలుగంటే నాలుగు... అంగల్లో షూటింగ్ స్పాట్‌కి చేరుకుంది.

దారిలో జీపులో శేషాచలం–


"పిన్నీ! నువ్వెందుకు ఇక్కడకు వచ్చావు? ఈ గణేష్ చాలా చెడ్డోడే!" అని ఆవిడ చెవిలో చెప్పడం, ఆవిడ జవాబు చెప్పేలోపే... గణేష్ ఇలాఖా లోనికి జీపు రావడం... వారిద్దరినీ




లోనికి తీసుకుని వెళ్లడం... అన్నీ అయి పోయాయి.

శేషాచలంతో గణేష్–

"ఏందయ్యా డెరక్టరూ ఏంది లొల్లి! నా సురేసుగాని ముఖానికి గా దెబ్బలేంది? ఎవడు గట్ల గీకింది. ముందుగాల ఆ అవులాగాన్ని తోల్కొని రా! ఎవడాడు?? ఆన్ని చంపుతా! గీ గణేష్ అంటే ఏందనుకుంటున్నావు!.. ఏదో పెద్దమనిసివి కదా అని ఇజ్జత్ ఇస్తాంటే... సూటింగ్ గంటే ఏదో యాకషన్ అనుకుం టాంటే, గిట్ల మొకమంతా గీకుతారా?" అంటూ శివాలెత్తుతూ, శేషాచలంకి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకుండా ఒకటే అరుపు.




శేషాచలం కొంత తేరుకుని మెదడులో తళుక్కున వెలిగిన ఆలోచనతో– "గణేష్ గారు!... నేను మీ పోరగానితో మస్తు ఫయిటింగ్ సీను ప్లాన్ చేసిన, షూటింగ్ చేస్తూ ఉంటే, ఎక్కడ నుంచో ఒక కోనసీమ పందెం కోడి వచ్చి... మీ సురేష్ ముఖం మీద అలా గీకింది అంతే!" అని సర్దబోయేంతలోనే శేషాచలం మీద గణేష్ విరుచుకుపడ్డాడు

"ఏందయ్యా నీ సినిమా కతలు! నా కాడ సెప్పుకు!! నా బిడ్డ గంతగా బాద పడ్తాంటే... పిల్లి, ఎలుక కతల్లుతావు!" అని పిచ్చి కుక్కలా అరుస్తూంటే, సురేష్ అంత బాధలో...

"లేదు నాయినా! డెరకటర్ సారు సెప్పింది నిజమే!... నా ముకం మీద గీకినాది పందెం కోడిపుంజే!" అని చెప్తూంటే... గణేష్‌కి ఏం మాట్లాడాలో తోచలేదు.

ఇంతలో కళ్ళజోడు సవరించుకుంటూ శేషాచలం వెనకనుంచి రాజ్యం పిన్ని వచ్చి ఎగాదిగా గణేష్‌ని చూస్తూ దగ్గరిగా వచ్చి...

"ఏరా గణేషూ! నీ తాత సింహాచలమేనా? మీ నాన్నా పేరు ఎంటిరా!... అవునూ... మీ నాన్న, అమ్మ, నువ్వు, నీ తమ్ముడు అందరూ రాత్రికి రాత్రే మీ తాతను వదిలేసి ఇన్నేళ్ళుగా ఇక్కడ ఉంటున్నారా?!... మీ నాన్న అప్పన్నే కదా!" అని అంటూ ఉంటే...మన కార్పొరేటర్ గణేష్‌కి, మన పాత సినిమాలో గతం గుర్తుకు తెచ్చుకునే సమయంలో రింగులు రింగులుగా తిరగడం మొదలైంది.

అలా గణేష్ ఆ రింగు రింగుల్లో గింగిరాలు తిరుగూంటే... బిక్కమొహంతో ఉన్న తన ముద్దుల శేష్‌తో నెమ్మదిగా రాజ్యం పిన్ని ఇలా చెప్పడం మొదలు పెట్టింది...

"వీడి తాత మన ఇంట్లో పాలికాపు, వీడికి పదేళ్ల వయసు వరకు, వీడి నాన్న కూడా వీడి తాతతో మన పొలంలో పనిచేసేవాడు. చిన్నప్పటి నుంచి ఈ గణేష్ గాడు గోచీ పెట్టుకుని వాళ్ళ నాన్నతో మనింటికి వచ్చేవాడు. నేను వాడికి బెల్లం జీళ్ళు, బెల్లం ఆవకాయ పెచ్చులు ఇస్తూంటే, నాకుతూ చిన్న చితక పనులు చేసి పెట్టేవాడు. అలా ఆ రోజుల్లో వీడి తాతకు, వీడి నాన్నకు మాటా మాటా పెరిగి... రాత్రికిరాత్రే వీడి నాన్న, అమ్మ, తమ్ముడు ఈ గణేష్‌గాడు నలుగురూ ఊరు విడిచిపెట్టి వెళ్లిపోయారు. ఎంత వెతికినా దొరకలేదు. ఆ బెంగతో వీడి తాత చనిపోయినప్పుడు కూడా వీళ్ళెవ్వరి జాడ తెలియలేదు. మళ్ళీ ఇప్పుడు వీడు ఇలా నాకు కనిపించడమే..." అంటూ కార్పొరేటర్ గణేష్ గతం చెప్పింది రాజ్యం పిన్ని కట్టప్ప లెవెల్లో.




ఇక్కడ ఇలాఖాలో ఇలా ఉంటే, అక్కడ చాముండేశ్వరి చిందులు తొక్కుతూ...

"ఏమైనాదిరా నా మగేష్ గానికి? ఎవడ్రా నా కొడుకు మీద చెయ్యేసి ఎదవ, ఆడి అంతు చూస్తా! ఏమనుకుంద్రు, ఈ సీమ బిడ్డ అంటే, నేను కడప రెడ్డమ్మ, పులిసింహారెడ్డి లకు పుట్టిన ఆడ పులిని అని అరుస్తూ, మహేష్ ఉన్న చోటుకు వచ్చి, వాడిని చూసి– "ఏమైందిరా మగేషా! ఎవడ్రా నీ మీద చెయ్యేసిన ఎదవ?" అంటూ పులి బిడ్డ లెక్క అరుస్తూ... మహేష్ పక్కన కూర్చుంది. **(సశేషం)**


# నెల నెలా నవ్వుల వెన్నెల





ప్రపంచ **తెలుగు కార్టూనిస్టులు** కలిసి ఏర్పరుచుకున్న వాట్సాప్ గ్రూపు సభ్యులు
ప్రతి **నెలా ఒక అంశం మీద** హాస్యానందం కోసం వే(గీ)సే కార్టూన్లు!


## ఈ నెల అంశం- **ఆకాశ రామన్న**


నిర్వహణ: **లాల్**


























ఏడుకొండల్లో, ఏడుగురు-
లవర్సున్నారు,,
తస్మాత్ జాగ్రత్త,
ఇట్లు
ఆకాశరామన్న.
పి.పి.నాయుడు.


ఆకాశ రామన్న
ఏదీ.. మీ సంతకం ఓ సారి చూపండీ!



లోపలెవరూ ఉండరు...
ఆకాశ రామన్నలు కదా!!
అఖిల భారత
ఆకాశరామన్నల
సంఘం ఆఫీస్ (రిజిస్టర్డ్


ఆకాశరామన్న ఇకముందు ఆకాశంనుండి పత్రాలు పంపడట
ఫోన్ లో మెస్సేజ్ పెడతా చూసుకో అంటున్నాడు ప్రభు


ఇదో... మీకే ఉత్తరం!
ఎవరో ఆకాశ రామన్నట!!


ఆకాశరామన్న పేరుతో వాట్సప్ చేసా..అంతే!!
ఎలా దొరికిపోయానో తెలీదు



మీరు అవివాహితగా ఉండి
పోవటానికి గల కారణం?
మారిన
వివాహవ్యవస్థ
పై చర్చ
"ఆకాశరామన్న"
ఉత్తరాలేం!!


మా మధ్య కూర్చున్న ఆకాశరామన్న
గారు ఆకాశరామన్న ఉత్తరాలు
రాసి గిన్నిస్ బుక్ లో ఎక్కినందుకు
చిరు సత్కారం



కూర్పు: **పోపూరి విశ్వనాథ్, 9133197111**



## ఆధారాలు:

**అడ్డం:**


**1.** ఒకప్పుడు కాలువలు దాటడానికి వాడే వెడల్పాటి పడవ **(4)**
**3.** గెలుపు **(3)**
**6.** కలతతోకూడిన తొందర **(3)**
**8.** చాలామంది, ముఖ్యంగా పాశ్చాత్యులు 'సరిగాలేని' ఈ సంఖ్యను అరిష్టంగా భావిస్తారు **(4)**
**11.** చాలా తేలిక, అవలీల **(4)**
**12.** చెడిపోవు, అసూయ **(2)**
**13.** శ్రీమదాంధ్రభాగవతాన్ని అందించిన మహాకవి ఇంటిపేరు అటునుంచి **(3)**
**15.** తలమీద వేళ్ళకణుపులతో మోదే దెబ్బ **(4)**
**16.** సంపాదన అపసవ్యంగా ఉంది **(3)**
**17.** గూడుకోసం చెట్లులేక నగరాల్లో తగ్గుతున్న పక్షి **(2)**

**నిలువు**

**1.** సోమరితనం **(3)**
**2.** వార్త **(3)**
**4.** తెలుగునవలారంగంలో కొత్త ఒరవడి సృష్టించిన సుప్రసిద్ధ రచయిత, వ్యక్తిత్వవికాసకులు **(4)**
**5.** హాని **(2)**
**7.** అల్లారుముద్దుగా పెరిగే చిన్నారి **(5)**
**9.** ఉచ్చారణ, సమాజంలో మాటచెల్లుబడి **(5)**
**10.** చేదుకాయలో కాయ తలకిందులయింది **(5)**
**14.** విసుగుతోకూడిన కోపం **(3)**
**15.** బాధతో కష్టాన్ని, ఆపదను విన్నవించడం **(2)**

## పదానందం-34 సమాధానం

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 వ | ర | 2 ల | క్ష్మి | ప్ర | 3 తం | | 4 ఆ |
| ట్టి | | ద | | | 5 రీ | క్ష | ప |
| 6 మా | రే | డు | | | ప | | ద |
| ట | | 7 వి | 8 చ్చ | ల | వి | 9 డి | |
| 10 లు | 11 వీ | | మ | | | 12 బ | ల్లి |
| | లు | | 13 ట్టు | బె | | కు | |
| | 14 నా | ది | పు | | 15 కొ | లు | వు |
| 16 రు | మా | | | 17 వా | | ప | |




Owned & Published by : Ramu Panda from D.No.8-215/4, Yerrabalem, Guntur Dist.
Printed at: Rainbow Print Pack, Hyderabad. Edited by.Ramu.P




# అక్షజ్ఞ పబ్లికేషన్స్


## ప్రచురణలు అభిరుచికి దర్పణాలు



**Akshagna Publications**

12-11-1364, Parasara Apartments, 2nd Floor,
Bouddha Nagar, Warasiguda, Secunderabad 500061
Ph: 8712729057, 8341450673, Email: akshagna.kruti@gmail.com

## ముళ్లపూడి వెంకటరమణ రచనలు


Scan the code for Akshagna Books

ఇంకొన్ని ప్రచురణలు...

ముళ్లపూడి శ్రీదేవి:
రమణీయ శ్రీ భాగవతం.
బ్నిం: బాపుగారితో నేను,
మిస్సస్ అండర్ స్టాండింగ్,
మరపురాని మాణిక్యాలు.
తనికెళ్ల భరణి: శివ చిలుకలు, భరణీయం.
ఎమ్వీయల్: అధిక ప్రసంగం
చేంబోలు శ్రీరామ శాస్త్రి:
సిరివెన్నెల తొలిగురువు, మనిషికి మరమ్మత్తు.



Hasyanandam September-2026 RNI No. APTEL 08387/01/1/2003-TC




**Sambamurty Enterprises**
12-10-04, Convent Street, Vijayawada-520 001. fone: 9676444548